# గెలుపు కోసం కాదు.. మెజార్టీ కోసం పని చేయండి



## జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు

నంద్యాల : నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో జరగబోయే ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం కాకుండా మెజార్టీ కోసం పార్టీ శ్రేణులంతా పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని బొల్లెద్దుల వీధిలో శిల్పా వర్గానికి చెందిన ఆంజనేయస్వామి దేవాలయం మాజీ ఛైర్మన్ గొరొంట్ల రామకృష్ణ, పద్మాశాలియ, మార్కెండేయ ఆంజనేయస్వామి మాజీ ఛైర్మన్ గంజి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ల కురాకు రవీంద్రన్నా, ఇబ్రహిం, బొల్లెద్దుల హరి, అరుణాచారి, మాధవవర్మ, సలాం, సుర్నా మరో 500 మంది తెదేపాకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. శిల్పా మోహన్‌రెడ్డి తెదేపా నుంచి వైకాపాలోకి ఎమ్మెల్యే పదవి కోసం వెళ్లాడని, కానీ వైకాపా అభ్యర్థి మాత్రమే అవుతాడని ఎమ్మెల్యే కాలేడన్నారు. నైతిక విలువలు లేకుండా బతుకుతూ వైకాపా తరపున పోటీ చేస్తూ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన గతంలో ఏం చేశారో, ఇప్పుడు ఏం చేస్తాడో చెప్పాలని ప్రజలు నిలదీయాలన్నారు. అనంతరం మంత్రి అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. శిల్పా మోహన్‌రెడ్డి గత 13 ఏళ్లు అధికారంలో ఉండి చేయలేని కార్యక్రమాలు భూమా నాగిరెడ్డి కూతురు, మంత్రి అఖిలప్రియ నాలుగు నెలల్లో పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాలను ముఖ్యమంత్రి సుందర నగరంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. నంద్యాల ప్రజల చిరకాల వాంఛ రోడ్ల విస్తరణకు రూ.160 కోట్లు నిధులు కేటాయించి పూర్తి చేస్తున్నారని తెలిపారు. శిల్పా మోహన్‌రెడ్డి భూగర్భ డ్రైనేజీకి నిధులు మంజూరైతే రోడ్లన్ని పగులగొట్టి ప్రజలను ఇబ్బందులకు పాలుచేసి పనులు పూర్తి చేయకుండా నిధులు వెనక్కి పోయేలా చేశారు. దీనికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. తర్వాత మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వైకాపా ఎమ్మెల్యేలంతా నంద్యాలకు వచ్చి శిల్పా మోహన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్నారని, 13 ఏళ్లలో ఆయన చేసిన అభివృద్ధి చూపి ఓట్లు అడగాలన్నారు. ఆయన హయాంలో ముగ్గురు ముస్లిం మహిళలను అత్యాచారం చేసి కుందూలో పడేస్తే, దానిని ఆత్మహత్యగా చిత్రీకరించి కేసును కొట్టేయించలేదా అని ప్రశ్నించారు. కుటుంబాన్ని బెదిరింపులకు గురి చేస్తే ఆ కుటుంబ సభ్యులు మొత్తం ఆత్మహత్య చేసుకోలేదా? మాజీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. వైకాపా నాయకులు ఇప్పటికైనా గుర్తించి పోటీ మానుకుంటే మర్యాద దక్కుతుందన్నారు. తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, నాయకులు మాట్లాడారు. అనంతరం తెదేపాకు మద్దతు తెలిపిన నాయకులకు కండువా వేసి అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ డా.నౌమన్, శాంతిరాం విద్యాసంస్థల డా.శాంతిరాముడు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్రరావు, గోపవరం సాయినాథరెడ్డి, రాజరాం, డా.జి.రవికృష్ణ, ఏవీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

కర్నూలు : మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్) టీకాను కుటుంబంలోని 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలవరకు వేయించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నరసింహులు పిలుపునిచ్చారు. జిల్లా కార్యాలయంలో డీఐఓ వెంకటరమణ, పీఓడీటీటీ సరస్వతిదేవి, డిప్యూటి డెమో ఎర్రంరెడ్డి, డా.విశ్వేశ్వర రెడ్డితో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీకాతో చిన్నపిల్లలకు తట్టు, పుట్టుకతో వచ్చే జబ్బులను నివారించడానికి వీలవుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 10.54 లక్షల పిల్లలను గుర్తించామని వీరందరికీ ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు టీకాలు వేస్తామని చెప్పారు. ఎటువంటి అపోహలు లేకుండా కార్యక్రమానికి సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో 6941, పట్టణ ప్రాంతాల్లో 1,353 కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టీకాకు సంబంధించిన గోడ పత్రాలను అధికారులు విడుదల చేశారు.

## ఉత్తమ పోలీసును సన్మానించిన ఎస్పీ



ఒంగోలు : బెస్ట్ పోలీస్ ఆఫ్ ది వీక్‌గా ఎంపికైన కందుకూరు గ్రామీణ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎం.బేగ్(హెచ్‌సీ: 1735)ను జిల్లా ఎస్పీ సత్యఏసబాబు సన్మానిం చారు. అతన్ని శాలువాతో సత్కరించి సర్టిఫికెట్‌తో పాటు నగదు బహుమతి అందజేశారు. బేగ్‌ను ఆదర్శంగా తీసుకుని జిల్లాలోని పోలీసులు ఉత్తమ కానిస్టేబుల్ ఆఫ్ ది వీక్‌గా ఎంపికయ్యేం దుకు కృషి చేయాలని సూచించారు. కార్య క్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ బి.మరియదాస్, సీసీ షేక్ సంధాని, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నర్రా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఆడి ఉత్సవం

### కిటకిటలాడిన తులుకానత్తమ్మ ఆలయం



చెన్నై : స్థానిక ఐస్‌హౌస్‌లోని తులుకానత్తమ్మ ఆలయంలో ఆడి ఉత్సవం వైభవంగా జరిగింది. కొందరు భక్తులు శూలాలు గుచ్చుకుని, మహిళలు పాలబిందెలతో ప్రదర్శనగా ఆలయానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. చెన్నై ఐస్‌హౌస్‌లోని నటేశన్ వీధిలో ఈ ఆలయం ఉంది. ఇక్కడ 25వ ఏడాది ఆడి ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అమ్మవారికి విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కొందరు శూలాలు గుచ్చుకుని ప్రదర్శనగా ఆలయానికి చేరుకున్నారు. మరికొందరు వీపునకు కొక్కీలతో ఆటోలు, అమ్మవారి విగ్రహాన్ని ఉంచిన బండిని లాగి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు 1008 పాలబిందెలతో ఆలయానికి ప్రదర్శనగా వచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. చిన్నపిల్లలు సైతం పాల్గొని తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. బృందాలుగా వస్తున్న భక్తులతో ఐస్‌హౌస్ నటేశన్ వీధి భక్తిగానంతో అలరించింది. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని పులకించారు.

## ఎవరూ మాట్లాడవద్దు

### యడ్యూరప్ప

బెంగళూరు : వీరశైవ, లింగాయత ప్రత్యేక ధర్మాలంటూ జరుగుతున్న వివాదానికి సంబంధించి భాజపా నాయకులెవ్వరూ స్పందించవద్దని భాజపా అధ్యక్షుడు యడ్యూరప్ప తాఖీదు జారీ చేశారు. ఈ వివాదానికి సంబంధించి లింగాయత, వీరశైవ మఠాలు ఇప్పటికే రెండు వర్గాలుగా చీలిపోయాయి. రెండూ వేర్వేరు ధర్మాలంటూ మాతె మహాదేవిపై ఆరోపణలు చేసిన రంభాపురి మఠాధిపతికి వ్యతిరేకంగా బసవదళ కార్యకర్తలు వేర్వేరు ప్రాంతాల్లో ఆందోళన నిర్వహించారు. బెళగావి, ఉత్తర కర్ణాటక, గదగ్ ప్రాంతాల్లో ఉన్న కొన్ని మఠాల అధిపతులు మాతె మహాదేవికి వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించాలని తీర్మా నించారు. ఈ నేపథ్యంలో వివాదానికి సంబంధించి వ్యాఖ్యల్ని చేసి, పార్టీని ఇరుకున పెట్టవద్దని నాయకులందరికీ ఆయన సూచిం చారు. ఈ అంశమై పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా దృష్టికి తీసుకు వెళ్లి తదుపరి కార్యాచరణను రూపొందించు కుంటామని పార్టీ నాయకులు తెలిపారు.

### రాతి ఉద్యానవనంలో శిల్పాల ఆవిష్కరణ

బెంగళూరు : లలిత సంగీతం, భావగీతాల స్వర సంయోజకులు పి.కాళింగరావు, మైసూరు అనంతస్వామి స్మరణార్థం బ్యూగల్ రాక్ ఉద్యానంలో ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఆ కళాకారుల ముఖ శిల్పాలను కేంద్ర మంత్రి అనంతకుమార్ ఆవిష్కరించారు. లలిత, శాస్త్రీయ, జానపద సంగీత ప్రపంచంలో సంగీత కళాకారులందరికీ వారు ప్రాతఃస్మరణీయులని ఆయన గుర్తు చేశారు. శిలా ఫలకంపై కంచు, ఇతర లోహాల మిశ్రమంతో తయారు చేసి అతికించిన ఈ శిల్పాలు ఆకర్షణీయంగా ఉన్నాయి.

## ప్రపంచ విపణిలో పోటీను తట్టుకోవాలి

### ఆర్యవైశ్య మహామండలి సమావేశంలో వక్తల పిలుపు

రాయచూరు : ప్రపంచ విపణిలో పోటీ తట్టుకుని వ్యాపారాలు చేయటానికి ఆర్యవైశ్యులు సన్నద్ధం కావాలని రాజ్యసభ సభ్యుడు, మాజీ మంత్రి టి.జి.వెంకటేష్ సూచించారు. దాంతో పాటు చిన్న మెలకువలు పాటించడం ద్వారా వ్యాపారంలో వృద్ధి సాధించవచ్చునని హితవు పలికారు. ఇక్కడి రంగమందిరంలో కర్ణాటక ఆర్యవైశ్య మహామండలి(బెంగళూరు) ఆధ్వర్యంలో రాయచూరు జిల్లా మహామండలి సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న వెంకటేష్ మాట్లాడుతూ వ్యాపార సూత్రాలు వివరించారు. ఉదాహరణకు సీజన్‌లో కొనుగోలు చేసి శీతలీకరణ కేంద్రాల్లో భద్రపరిస్తే ధర ఉన్నప్పుడు విక్రయించవచ్చన్నారు. పట్టణ శివార్లలో అభివృద్ధి ఉంటే అక్కడ భూములు కొనుగోలు చేయాలని, అది లాభం చేకూరుస్తుందన్నారు. ఎంతో కష్టపడి ఆస్తులు సంపాదిస్తున్నారని, సంస్థలు స్థాపిస్తున్నారని రాబోయే కాలంలో అవి అన్యాక్రాంతం కాకుండా రక్షణకు ఇప్పటి నుంచే తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా కుటుంబ యజమాని మంచి అలవాటు కలిగి ఉండాలని, చక్కని నడవడిక ఉండాలన్నారు. దక్షిణాదిలో వైశ్యులను ఉత్తరాదిన బనియాలుగా పిలుస్తున్నారని వారితో సంబంధాలు కలుపుకోవాలని దీని వల్ల ఇద్దరూ ఇంకా అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. దక్షిణాది నుంచి తాను ఒక్కడినే వైశ్యుల తరపున రాజ్యసభకు ప్రాతినిథ్యం వహిస్తున్నానని, ఉత్తరాదిన బనియాలు 39మంది ఎంపీలుగా ఉన్నారని వివరించారు. ఏదో ఒక రోజు అధికారాన్ని చేపట్టే స్థాయికి ఎదుగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో కులాల వారు మతాలను మారుస్తున్నారని చెబుతూ మతం మార్చని ఒకే ఒక కులం వైశ్యులుగా పేర్కొన్నారు. ప్రజారంజకగా పాలించిన మౌర్యులు, సమాజ సేవకులు రాజారామ మోహన్‌రాయ్, గాంధీ, పొట్టి శ్రీరాములు వైశ్య సమాజానికి చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. తిరుపతిలో సీతమ్మ ట్రస్ట్‌కు చెందిన భూమిలో నిర్మాణాలను అభివృద్ధి చేయటానికి కర్ణాటక ఆర్యవైశ్య మహామండలికి కొంత భూమి కేటాయించేందుకు సిద్ధమన్నారు.

వడ్డీ లేని రుణం ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వరులు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాపారులు పన్నుల ద్వారా రూ.340 కోట్లను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇతర వర్గాల వారికి వ్యాపారపరంగా సౌలభ్యాలు కల్పిస్తే అభ్యంతరం లేదని, అయితే ఉద్యోగాలను కేటాయించే సమయంలో అందరికీ ఒకే మార్కులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి వడ్డీ లేని రుణం ఇవ్వటానికి కర్ణాటక ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించేలా ఒత్తిడి తేవాలని కోరారు. కర్ణాటక ఆర్య వైశ్య మహామండలి రాష్ట్రాధ్యక్షుడు, ఎమ్మెల్సీ శరవణ మాట్లాడుతూ రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో, బయటా ఆందోళన చేస్తామని ప్రకటించారు. త్వరలో శక్తి ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు.

గతంలో ఇతరులతో కలిపి వైశ్యులకు ఐదు శాతం రిజర్వేషన్లు ఉండేవని, తర్వాత ఉత్తర భారత్ నుంచి ఇక్కడికి వచ్చిన అధికారులు రద్దు చేయించారని ఆరోపించారు. సమాజ ప్రజలు వ్యాపారాలకే పరిమితం కాక రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పేద మహిళలు తమ కాళ్లపై నిలబడేందుకు రూ.7 లక్షలు ఆర్థికసాయం ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు నివేదితా, జిల్లా ఆర్యవైశ్య మహామండలి అధ్యక్షుడు గాణదాళ లక్ష్మిపతి, కొండా కృష్ణమూర్తి, సావిత్రి పురుషోత్తం, వీరణ్ణ ముదగల్ తదితరులు వేదికను అలంకరించారు. ఈ సందర్భంగా శెట్టి నాగరాజకు సమాజ భూషణ పురస్కారాన్ని ప్రదానం చేశారు. దృష్టి ఆసుపత్రిచే ఉచిత కంటి శిబిరం జరిగింది. హృదయ పరీక్ష శిబిరం నిర్వహించారు.

**మొదటి పేజీ తరువాయి**

## దౌత్యాధికారులకు ఉద్వాసన

ఎంబసీల్లో 1000 మందికి పైగా ఉద్యోగులున్నారు. వీరిలో అమెరికన్లతో పాటు రష్యన్లు కూడా ఉన్నారు. అయితే ఈ సంఖ్యను 455కు తగ్గించుకోవాలని రష్యా ఆదేశించింది. మిగిలిన వారిని సెప్టెంబర్ 1 నుంచి తొలగించాలని పేర్కొంది.

దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్థానిక మీడియాతో మాట్లాడారు. రష్యా, అమెరికా మధ్య సత్సంబంధాలు పెరుగుతాయని భావించాం. కానీ పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. అమెరికాకు దీటుగా సమాధానం చెప్పాల్సిన సమయం ఇదే అని మేం అనుకున్నాం అని పుతిన్ అన్నారు.కాగా.. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. ఇది అవాంఛనీయమైన ఘటన అని పేర్కొంది. రష్యా నిర్ణయంపై ఇప్పుడే ఎలాంటి ప్రకటనలు చేయలేమని తెలిపింది. అయితే రష్యాలోని అమెరికా దౌత్య కార్యాలయాల్లో ఎంతమంది పనిచేస్తున్నారో చెప్పేందుకు విదేశాంగ శాఖ నిరాకరించింది.

కాగా.. రష్యా, అమెరికా మధ్య ఇలా దౌత్యవేత్తలను తగ్గించడం ఇది తొలిసారేం కాదు. 2016లో అమెరికా అధ్యక్ష ఎన్నికల విషయంలో రష్యా జోక్యం చేసుకోవడంతో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ నేపథ్యంలో అమెరికాలో పనిచేస్తున్న 35 మంది రష్యన్ దౌత్యవేత్తలను దేశం నుంచి పంపిస్తూ ఆదేశాలు జారీచేశారు.

## లాలూకు నితీశ్ మరో షాక్!

వరకు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారు ఆర్జేడీ అధినేత లాలూ సన్నిహితులే. గతంలో కోర్టు ఆదేశాల మేరకు అప్పటి డీఐజీ ఇసుక మాఫియాపై విచారణ జరపగా.. లాలూ క్లోజ్ ఫ్రెండ్స్ పేర్లు బయటపడ్డాయి. అందులో ఎమ్మెల్యేలు అరుణ్ యాదవ్, రాధాచరణ్ సేత్, మరో నేత సుభాష్ యాదవ్ కూడా ఉన్నారు. ఈ విషయంలోనే నితీశ్, లాలూ మధ్య అప్పట్లో విభేదాలు వచ్చాయి. ప్రభుత్వం అనుమతి ఇచ్చినదాని కంటే 25 రెట్లు ఎక్కువ ప్రదేశంలో ఇసుక తవ్వకాలు సాగుతున్నాయని ఈ విచారణలో తేలింది. పర్యావరణ నిబంధనలను అస్సలు పాటించలేదని స్పష్టంచేసింది. ఇప్పుడీ ఇసుక దందాపై ఉక్కుపాదం మోపడం వల్ల లాలూని కోలుకోలేని దెబ్బ తీయాలని నితీశ్ భావిస్తున్నారు. గత వారం ఆర్జేడీకి గుడ్‌బై చెప్పి తన పాత మిత్రుడు బీజేపీతో నితీశ్ చేతులు కలిపిన విషయం తెలిసిందే.

## మోడీకి మాజీ సైనికోద్యోగుల బహిరంగ లేఖ

వ్యక్తం చేశారు. దేశంలో ఏం జరుగుతోందో అర్థం కాని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆ లేఖలో అభిప్రాయపడ్డారు. అకారణంగా చోటుచేసుకొంటున్న దాడులను వారు ప్రస్తావించారు. అంతేకాదు ముస్లింలు, దళితలను లక్ష్యంగా చేసుకొని చేసే దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ దాడులను ఖండించిన వారిని జాతి వ్యతిరేకులుగా చిత్రీకరించే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ తరహ ప్రచారాన్ని కూడ తాము ఖండిస్తున్నట్టుగా వారు ఆ లేఖలో పేర్కొన్నారు. సుమారు 114 మంది మాజీ సైనికోద్యోగులు ఈ లేఖపై సంతకాలు చేశారు.

## ఉద్దానం సమస్యపై పవన్ చొరవ ముదావహం

కల్యాణ్ చొరవ తీసుకోవడం అభినందనీయమని చంద్రబాబు అన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య 30 ఏళ్లుగా పీడిస్తూనే ఉందని, సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందన్నారు. హార్వర్డ్ వైద్య బృందం సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని సీఎం స్పష్టంచేశారు. కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామన్నారు. వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కల్గించే అనేక చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు.

***హార్వర్డ్ వైద్య బృందంతో సీఎం భేటీ***

ఏకాంత భేటీ అనంతరం హార్వర్డ్ ప్రొఫెసర్లు, వైద్యుల బృందంతో కలిసి పవన్ ముఖ్యమంత్రిని కలిశారు. ఈ భేటీలో మంత్రి కామినేని శ్రీనివాస్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాల కొండయ్య హార్వర్డ్ వైద్య బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## కృష్ణాష్టమికి సర్వం సిద్ధం!

బస్సులు ఏర్పాటు చేయనున్నామనీ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇస్కాన్ స్థలదాత డాక్టర్ కేశన్న, సభ్యులు రంగారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో తెలంగాణ హోంమంత్రి

ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులను మంత్రికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి నాయని మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చానని, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆహ్వానించడంతో ఇక్కడకు వచ్చానని తెలిపారు. సినీ పరిశ్రమలోని కొందరు నటులకు డ్రగ్స్ వ్యవహారంలో సంబంధం ఉన్నట్లు అధికారులకు అనుమానాలు రావడంతో అందరిని విచారిస్తున్నారని తెలిపారు. ఇందులో పెద్దనటులున్నా వదలబోమని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో అల్పాహారం తీసుకుని తిరుమలకు శ్రీవారి దర్శనార్థం బయలుదేరి వెళ్లారు. అంతకుముందు వై%కాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునీశ్వర్‌రెడ్డి, వైఎస్‌ఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు లోకనాధరెడ్డి మంత్రిని శాలువతో సన్మానించారు.

## వైహెచ్‌ఏఐ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సన్నాహాలు




బ్రహ్మపుర బజారు : వచ్చే జనవరిలో జరగనున్న యూత్ హాస్టల్స్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్‌ఏఐ), బ్రహ్మపుర యూనిట్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని, ఈ సందర్భంగా వచ్చే నెలల్లో వివిధ కార్యక్రమాలు, వినోదాత్మక పోటీలు తదితరాలు జరుపు దామని వైహెచ్‌ఏఐ బ్రహ్మపుర యూనిట్ ప్రతినిధులు అన్నారు. స్థానిక ప్రేమ్‌నగర్ ప్రధాన రహదారిలో సెయింట్ జేవియర్స్ స్కూల్ ప్రాంగణంలో వైహెచ్‌ఏఐ ప్రత్యేక సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న బ్రహ్మపుర యూనిట్ అధ్యక్షుడు చంద్రశేఖరసాహు, ఛైర్మన్ కమలాకాంత్ పాణిగ్రహి మాట్లాడుతూ వచ్చే జనవరి 27, 28 తేదీల్లో జరగనున్న గోల్డెన్ జూబ్లీ వేడుకల కోసం అన్ని సంస్థల ప్రతినిధులతో, కొందరు ప్రముఖులతో ఒక కమిటీని ఏర్పాటుచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు మొదటి వారం నుంచి పాఠశాల, కళాశాలల స్థాయిలో వ్యాస రచన (ఇంగ్లీషు, ఒడియా), వక్తృత్వం, క్విజ్ పోటీలు, నృత్య, ఏకపాత్రాభినయం, పాటలు పోటీలు జరగనున్నాయని చెప్పారు. అంతేకాకుండా అంతర్ పాఠశాలల స్థాయిలో బృందగానం, జానపద నృత్యం, ఆధునిక నృత్యాలు ఉంటాయని అన్నారు. రానున్న నాలుగు నెలల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు, అస్కా, జరడా లలో గ్రామీణ కార్యకలాపాలు చేపడతామని వివరించారు. గోపాల్‌పూర్ తీరంలో జాతీయ సీ బీచ్, బోటింగ్ ఎక్స్‌పెడిషన్ కార్యక్రమం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, చైతన్య కార్యక్రమాలు, స్వఛ్ భారత్, సామాజిక కార్యక్రమాలు, కవలల మేళా, క్రీడా పోటీలు, 90 ఏళ్ల పైబడినవారికి సత్కా రాలు, ఆరడుగులు ఎత్తున్న వారిని గుర్తించి జ్ఞాపికలు అందజేయడం ఇతరత్రా కార్య క్రమాలు నిర్వహించనున్నామని, వీటి నిర్వ హణకు అందరి సహకారం ఎంతో అవసరమని సాహు, పాణిగ్రహి అన్నారు. మరికొద్ది రోజుల్లో వేడుకల పూర్తి వివరాలతో మరో సమావేశం జరపనున్నామని వారు చెప్పారు.

## 'డీ నోటిఫికేషన్‌కు అవకాశం ఇవ్వవద్దు'

బెంగళూరు : ఆయా జిల్లాల్లోని 1500 చెరువులను డీనోటిఫికేషన్ ద్వారా స్వాధీన పరచుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ గవర్నర్ వజుభాయి వాలాకు ప్రతిపక్ష నాయకుడు జగదీశ్ శెట్టర్ లేఖ రాశారు. డీ నోటిఫికేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ రెండు పుటల లేఖను గవర్నర్‌కు పంపారు. మౌలిక స్వరూపాన్ని కోల్పోయిన, నీటి నిలువలు లేకుండా నిర్జీవంగా మారిన చెరువులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇప్పటికే తెప్పించుకుందని శెట్టర్ గుర్తు చేశారు. డీ నోటిఫికేషన్ చేయించేందుకు రెవెన్యూ శాఖ ఇప్పటికే ఆయా చెరువులకు సంబంధించిన వివరాలను తెప్పించుకుంటోందని తెలిపారు. నిర్జీవంగా మారిన చెరువులను డీ నోటిఫికేషన్ ద్వారా స్వాధీనపరచుకుని, ఆ భూముల్ని ప్రైవేటు నిర్మాణ సంస్థలకు అప్పగించేందుకు కుట్ర జరుగుతోందని తనను కలుసుకున్న విలేకరుల వద్ద శెట్టర్ ఆరోపించారు. చెరువుల్లోకి నీరు తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తే భూగర్భ జల మట్టం పెరుగుతుందని, చుట్టుపక్కల భూములు సస్యశ్యామలం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# అతి మధురం హరికథామృతసారం

- శ్రీమఠంలో సామూహిక పారాయణం
- పాల్గొన్న 500 మంది మహిళలు



మంత్రాలయం : రాఘవేంద్రస్వామి మఠంలో దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక హరికథామృతసారం పారాయాణం నిర్వహించారు. శిక్షణ శిబిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ హరినామ సంకీర్తనలు రాఘవేంద్రస్వామి వారికి ఎంతో ప్రీతి అన్నారు. హరినామం తలిచినా మోక్షమార్గాన్ని చేరుతారన్నారు. అనంతరం 500 భజన మండలి మహిళలు సామూహిక హరికథామృతసారం పారాయాణం చేశారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 6గంటల వరకు పారాయణం సాగింది. హరికథామృతసారంలోని 32 అధ్యాయాల్లో ఉన్న 1086 పద్యాలను ఇద్దరు చిన్నారులు, మరో ముగ్గురు మహిళలు పుస్తకం చూడకుండా పారాయణం చేశారు. వీరిని పీఠాధిపతి, పండితులు ప్రశంసించారు. పరీక్షల్లో ఉత్తీర్ణలైన వీరికి పీఠాధిపతి పారితోషికం ఇచ్చి ఆశీర్వదించారు.

కార్యక్రమంలో రాజా ఎస్ గిరియాచార్, ప్రిన్సిపల్ ఎన్.వాదీరాజాచార్, దాససాహిత్య ప్రాజెక్టు డైరెక్టర్ అప్పణ్ణచార్, ఉరుకుంద ట్రస్టుబోర్డు సభ్యుడు వ్యాసరాజచార్, సుళాది హనుమేష్‌చార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలి

నెల్లూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గృహాలు, రుణాలు, పింఛన్ల కేటాయింపులో సమన్యాయం కల్పించేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా సీనియర్ నాయకులు తెదేపా జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రను తన ఇంట్లో కలసి కోరారు. పలు అంశాలు, ప్రభుత్వ పథకాలు, కేటాయింపులపై చర్చించారు. పర్యావరణానికి తీవ్ర విఘాతం కల్పించే తోళ్లపరిశ్రమ ఏర్పాటు చేయవద్దని, దుగరాజపట్నం పోర్టు ఏర్పాటుచేయాలని కోరారు. జన్మభూమి కమిటీలతో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేందుకు భాజపా కార్యకర్తలకు స్థానం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఆపార్టీ నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పేర్నాటి రంగారెడ్డి, మిడతల రమేష్, రంగినేని కృష్ణయ్య, జి.భరత్‌కుమార్, పనబాక కోటేశ్వరరావు, అన్నం శ్రీనివాసులు, ముద్దు శ్రీనివాసులు,పాదర్తి కోటారెడ్డి, గంగుల జనార్ధన్, సాయి శ్రీనివాసులు, కామంచి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు

## అధికారులు పూర్తి సహకారం అందించాలి

నంద్యాల : ఎన్నికల విధుల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సత్య నారాయణ పేర్కొన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ బూత్‌ల వద్దకు వచ్చిన ఓటర్లు నిర్భయంగా ఓటు వినియోగించుకునేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం ఉప ఎన్నికలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ మాట్లాడుతూ... సెక్టార్ అధికారులు పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీ గోపినాథ్ జెట్టి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఏదైనా ఫిర్యాదులు వస్తే ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి సమక్షంలో విచారణ చేయాలని సూచించారు. ఏదైనా గృహంలో సమస్యలను పరిశీలించడానికి వెళ్లినప్పుడు తప్పకుండా మహిళా పోలీసులను వెంట తీసుకుపోవాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో ముందుకెళితే గుర్తింపు

### మంత్రి సోమిరెడ్డి

నెల్లూరు : ప్రణాళికాబద్ధంగా ముందుకెళితే అనుకున్న లక్ష్యాలు విజయవంతంగా పూర్తవుతాయి. అందించిన సేవలు ప్రజల్లో గుర్తుండిపోతాయని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఎసీఎస్ కల్యాణ మండపంలో వ్యవసాయశాఖ జేడీ హేమ మహేశ్వరరావు పదవీ విరమణను పురస్కరించుకుని మండల వ్యవసాయశాఖ అధికారులు, ఎంపీఈవోలు తదితరులు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొని హేమ మహేశ్వరరావు సేవలను కొనియాడారు. ఈసందర్భంగా ఆయనను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హేమమహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగం చేసే సమయంలో ఒత్తిడి ఉంటుందని, దీంతో మనం కంగారుపడి తోటి ఉద్యోగులను కంగారు పెట్టడం వల్ల ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషినల్ డైరెక్టర్ రవికుమార్, పశు సంవర్ధకశాఖ జేడీ శ్రీధర్‌కుమార్, గుంటూరు పశుసంవర్ధకశాఖ జేడీ కృపానందం, ఎల్‌డీఎం వెంకట్రావ్, ఆత్మపీడీ ఆనందకుమారి, ఉద్యన శాఖ పీడీ ఉమాదేవి, ఏపీఐఎంపీ పీడీ రమాణారెడ్డి, ఒఎస్‌డీ ప్రసాద్, రైతునాయకులు కోటిరెడ్డి, ఎరువుల డీలర్ల సంఘం నాయకులు మాల్యాద్రి, ఏడీలు కన్నయ్య, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సముద్రంలోకి దారి మూసివేతపై

# మత్సకారుల ఆందోళన

చిల్లకూరు : సముద్రంలోకి వెళ్లేందుకు వీలుగా ఉన్న దారిని మూసివేయడంపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. మండలంలోని తమ్మినపట్నం పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ల దిబ్బలో నివసిస్తున్న మత్స్యకారులకు చేపలవేట జీవనాధారం. ఇక్కడున్న కండలేరు కాలువ లోంచి బోట్ల సాయంతో సముద్రంలోకి వేటకు వెళ్లేందుకు వీలుగా గతంలో దారి ఉండేది. ప్రస్తుతం పోర్టు ఏర్పాటుతో భద్రతా చర్యల్లో భాగంగా దానిని మూసివేశారు. ఈ క్రమంలోనే సముద్రంలోకి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపో తున్నారు. మూడురోజుల క్రితం మరబోటు సముద్రంలో తిరగబడిందని దాన్ని ఒడ్డుకు చేర్చాలంటే అవస్థలు పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మూసివేసిన దారిని తెరిచేందుకు మత్స్యకారు లంతా సముద్రం వద్దకు చేరుకొన్నారు. అప్పటికే పోర్టు భద్రతా సిబ్బంది అక్కడ మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. జీవనోపాధికి ఆటంకం కలిగించడంపై పోర్టు ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు.

దారిని యథావిధిగా ఉంచడంతో మత్స్యకారులు శాంతించారు. దారిని మూసి వేసేందుకు ప్రయత్నిస్తే మళ్లీ ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

# మందుల రంగంపై అవగాహన సదస్సు




ఒంగోలు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ పార్మసీ విక్రయాల వల్ల యువత పెడదోవ పడుతుందని డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణారావు అన్నారు. స్థానిక పాలకేంద్రం వద్ద ఉన్న రావూరి లింగారెడ్డి కన్వెన్షన్ హాలులో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎన్.హనుమంతరావు, పావులూరి శ్రీధర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. జీఎస్టీ వల్ల మందుల దుకాణాలకు పని భారం పెరుగుతోందన్నారు. దీనిపై ప్రభుత్వం ఇంతవరకు అవగాహన కల్పించలేదన్నారు. ఆధార్, పాన్‌కార్డు, పాస్‌పోర్టు పత్రాలతో లింకు పెట్టి ప్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జీఎస్టీలో లోపాలపై త్వరలో జాతీయ సంఘం పోరాట కార్యక్రమం చేపడుతుందని చెప్పారు. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్ పార్మసీ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టబోయే ట్రాక్ అండ్ ట్రేస్ పద్ధతుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దుకాణాలు మూతపడే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలకు మందుల లభ్యత ఉండదని తెలిపారు.

అవగాహన సదస్సు అనంతరం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో తీసుకోబోయే కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు. జిల్లాలో ప్లానిటోరియం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సమా వేశంలో కె.రామానుజం, ఇ.రంగారావు, వేమూరి సుబ్బారావు, కొల్లాబుజ్జి, జి.వి.రెడ్డి, అశ్వినీమూర్తి, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఐరిస్ బయోమెట్రిక్

గిద్దలూరు : వెనుకబడిన తరగతులశాఖ వసతి గృహాల్లో ఐరిస్-బయోమెట్రిక్ యంత్రాలతో హాజరు నమోదును ప్రారంభించారు. బోగస్ విద్యార్థులను అరికట్టేందుకు గత ఏడాది వసతిగృహాలకు బయోమెట్రిక్ యంత్రాలను అందజేసినా అవి పనిచేయలేదు. వేలిముద్రలు సక్రమంగా నమోదు కాలేదు. దీంతో అవి మూలనపడ్డాయి. తాజాగా బయోమెట్రిక్ యంత్రాలకు ఐరిస్‌ను అనుసంధానం చేసి పంపించడంతో ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల మధ్య వాటితో హాజరు నమోదు చేస్తున్నారు. ఐరిస్ యంత్రంలో కనుపాపను నమోదు చేస్తున్నారు. ఇవి ఎక్కువ సమయం పనిచేసేలా సామర్థ్యం ఉన్న బ్యాటరీ, సిగ్నల్ వ్యవస్థ బాగున్న సిమ్‌కార్డులను అందిస్తే వీటి ప్రయోజనం నెరవేరుతుందని నిపుణులు అంటున్నారు.

## వర్షం కోసం వరుణయాగం

సి.బెళగల్: సి.బెళగల్‌లో రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో భక్తుల ఆధ్వర్యంలో వర్షం కోసం వరుణ యాగం ఘనంగా జరిపారు. ముందుగా చిన్నారులతో చక్రబావి నుంచి వెయ్యి నూట పదహారు బిందెలతో నీరు పోయించి రాజరాజేశ్వరి స్వామికి జలాభిషేకం చేశారు.

అనంతరం అభిషేకపూజలు ఘనంగా జరిపారు. ఆలయం ముందు పురోహితుడు నర్సింహారావు ఆధ్వ ర్యంలో హోమగుండం ఏర్పాటు చేశారు. హోమగుండంలో రుషికేశ్వరుడు మహర్షి మట్టి ప్రతిమను, గంధపు చెక్కలు, నెయ్యి, సుగంధ ద్రవ్యాలు వేసి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు రామ్మోహన్ రెడ్డి, సీవీ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్యాడ్మింటన్ అకాడమీ ఎంపికలు

నెల్లూరు : రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ అకాడమీ ఎంపికలు ముగిశాయి. రెండు రోజుల నుంచి నగరంలోని ఏసీ క్రీడా మైదానంలో ఎంపికలు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు ఇక్కడకు వచ్చారు. 20 మంది చొప్పున బాలురు, బాలికల ఎంపికకు నిర్వహించిన ఈ పోటీల్లో హాజరైన వారి ప్రతిభా పాటవాల నివేదికను అధికారులు ప్రభుత్వానికి పంపారు.

అనంతరం తుది జాబితా ప్రకారం అకాడమీలో స్థానం దొరుకుతుంది. చివరి రోజు శాప్ ఏడీ రమణ, బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎంపికలను పర్యవేక్షించారు.

### బాక్సింగ్‌లో నెల్లూరు క్రీడాకారులకు బంగారు పతకాలు

నెల్లూరు : : ఈ నెల 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ టోర్నమెంటులో నెల్లూరుకు చెందిన క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచారు.

సీనియర్స్ విభాగంలో ఎస్‌కే కిరణ్ తేజ, జూనియర్స్ విభాగంలో ఎస్.వర్షిత, జి.తరుణ్ బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పలువురు వీరిని అభినందించారు. వీరికి శిక్షకులుగా సూర్య నారాయణ వ్యవహరించారు.

## ఇళ్ల మధ్య మద్యం దుకాణం వద్దు



గిద్దలూరు : గిద్దలూరు కొంగళవీడు రహదారిలోని శ్రీనివాస మహల్ ప్రాంతంలోని బేల్దారి రామిరెడ్డి ఇంటి సమీపాన మద్యం దుకాణం ఏర్పాటుకు నిర్వాహకులు గది నిర్మాణం చేపడుతుండటంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి ఆధ్వర్యంలో వారు నిర సన తెలిపారు. దర్గా, వినాయకస్వామి దేవస్థానం నివాస గృహాలు ఉండే సమీపంలో మద్యం దుకాణం ఎలా ఏర్పాటు చేస్తారని నిర్వాహ కులపై మహిళలు మండిపడ్డారు.

ఇలాంటి ప్రాంతంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు మద్యం దుకాణం ఏర్పాటుకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం దుకాణం ఏర్పాటు చేసేం దుకు చేపడుతున్న నిర్మాణాలను ఆపకపోతే గదులను తాము పడగొట్టేందుకు సిద్ధమని మహిళలు నిర్వాహకులకు తెలియ జేశారు. తమకు మద్యం దుకాణం ఏర్పాటుకు కలెక్టర్ అనుమతి ఇచ్చారని నిర్వాహకులు తెలియ జేయడంతో మద్యం దుకాణం పెడితే దుకాణాన్ని ధ్వంసం చేసేందుకు వెనుకాడమని మహిళలు స్పష్టం చేశారు. నివాస ప్రాంతం, దేవస్థానం, దర్గా, ఉండే ప్రాంతాల్లో మద్యం దుకాణం ఏర్పాటు చేయ కుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ సిబ్బందిని

# ఒత్తిళ్లకు గురిచేస్తున్న యాజమాన్యం

నెల్లూరు : జిల్లాలో మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు తీవ్ర ఒత్తిళ్లకు అధికారులు గురిచేస్తున్నారని ఉపాధి హామీ ఉద్యోగుల సమాఖ్య (జేఏసీ) జిల్లా అధ్యక్షులు బద్దిపూడి మధు పేర్కొన్నారు. నెల్లూరు సెయింట్ జాన్స్ పాఠశాలలో ఆస మాఖ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ఉపాధి హామీ పథకంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

అయితే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సంవత్సరం మొత్తం లక్ష్యాన్ని అయిదు నెలల్లో పూర్తి చేయాలని యాజమాన్య ఒత్తిళ్లు ఎక్కువై, మానసికంగా ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. ఈక్రమంలో వారానికి, నెలవారికి సంబంధించిన లక్ష్యాలను పూర్తి చేయని ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యల రూపంలో షోకాజ్ నోటీసులు, అకారణ బదిలీలు, సస్పెన్స్‌న్లు లేదా ఉద్యోగులను గాలిలో పెడుతున్నట్లు తెలిపారు. వీటితోపాటు నెలవారి జీతాలను సక్రమంగా చెల్లించకుండా జాప్యం చేయడం, జీతాల్లో కోత విధించడం చేస్తున్నట్లు తెలిపారు.

దీనికి నిరసనగా ఆగస్టు రెండో తేదీ ఉపాధి హామీ అన్ని కేడర్ల సంఘాలు ఏకమై పాత డ్వామా కార్యాలయం నుంచి ప్రదర్శనగా కొత్త డ్వామా కార్యాలయం వరకు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో...

జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరు దయానంద్, జిల్లా కోశాధికారి ఎన్.శ్రీనివాసులు, మోడి శంకర నారాయణ, బి.జ్ఞానప్రకాష్, కె.సుమన్, జ్యోతి, పి.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కురువలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కర్నూలు : జిల్లా కురువ సంఘం ఆధ్వ ర్యంలో జడ్పీ ఆవరణలోని ఎంపీపీ సమావేశ మందిరంలో పది, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రతిభావంతులకు పురస్కారాలు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పుల్లన్న, అఖిలభారత కురువ సంఘం ఉపాధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, విశ్రాంత ఉపన్యాసకులు డా.మద్దయ్య, విశ్రాంత తహసీల్దార్ క్రిష్టన్న అతిథులుగా హాజరై ప్రసంగించారు.

బీసీల్లో చాలా కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న కురువలకు ఫెడరేషన్ ఏర్పాటు చేయకపోవటం విచారకరమన్నారు. ప్రభుత్వం స్పందించి ఇందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కురువలు ఐక్యంగా ఉండి ఆర్థికంగా, రాజ కీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలని సూచించారు.

కార్యక్రమంలో సురక్షిత ఆస్పత్రి అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్, సంఘం కోశాధికారి కేసీ నాగన్న, సీనియర్ నాయ కులు గడ్డం రామకృష్ణ, ఇతర జిల్లాలకు చెందిన నాయకులు డాక్టర్ తర్సాలప్ప, వెంకట్రాముడు, సదానంద, రాజమౌళి, మల్లయ్య, జిల్లా నాయకులు వెంకటకృష్ణ, రామకృష్ణ, తవుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహ శక్తులకు తెదేపా మద్దతివ్వదు

నెల్లూరు : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎవరైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని, చివరకు తమ పార్టీకి చెందిన వారున్నా సహించేదిలేదని, అధికారులపై ఎలాంటి ఒత్తిళ్లుండవని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర స్పష్టంచేశారు. క్రికెట్ బెట్టింగ్ మూలాలను ఏరివేయాలని, జిల్లాలో వేలాది కుటుంబాలు సర్వనాశనమవుతున్నాయని, ఈ ముఠాపై చర్యలు తీసుకోవాలని ముందుగా తామే పోలీసులను కోరామని పేర్కొన్నారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం పారదర్శక పాలన అంది స్తోందని, ఎలాంటి అరాచక, అసాంఘిక కార్య కలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకుం టోందని తెలిపారు. ఈ విషయంలో పోలీసులు, జిల్లా అధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఇసుక, ఎర్రచందనం, క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ చర్యలు ఎక్కువయ్యాయని, వీటిపై కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అధికారులు కఠినచర్యలు తీసుకుం టున్నారని, వారిని అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఉన్న నాయకు లందరూ వైకాపా వారేనని, త్వరలోనే ఎస్పీ అరెస్టు చూపిస్తే ఎవరెవరు ఉండేది తేలు తుందన్నారు. తమ పార్టీకి చెందిన సానుభూతు పరులు, కార్యకర్తలు ఒకరిద్దరు ఉంటే ఉండొ చ్చని, వారిని కూడా తాము ఉపేక్షించడం జరగదన్నారు. ఈనెల 28న జరిగిన జిల్లా తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో ఇసుక తరలింపు వ్యవహారంలో తలెత్తుతున్న ఇబ్బం దులపైనే చర్చ జరిగిందని, దాంతో మంత్రి నారాయణ, తాను కలెక్టరు, ఎస్పీలతో మాట్లాడా మని తెలిపారు. దీనిపై కలెక్టరు ముత్యాలరాజు పోలీసు, రెవెన్యూ, గనులశాఖాధికారులతో శనివారం సమీక్ష నిర్వహించి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారన్నారు. సాక్షి దినపత్రిక, సాక్షి ఛానల్‌లో రెండు రోజుల నుంచి తెదేపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రసారం చేస్తున్న కథనాలు, వార్తలను ఆయన ఖండించారు. ఈ సమావేశంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, చాట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిమ్మ ధరలు.. తగ్గిన దిగుబడి

గూడూరు : గూడూరు నిమ్మ మార్కెట్‌లో నిమ్మకాయల ధరలు అనూహ్యంగా పెరిగాయి. రైతుల వద్ద దిగుబడి పూర్తిగా పడిపోయింది. గూడూరు ఒకటో పట్టణ, రెండో పట్టణ నిమ్మ మార్కెట్‌లో బస్తా రూ.3 వేలు అత్యధిక ధర పలికింది. ఈనెల ప్రారంభం నుంచి రూ.300 నుంచి రూ.1500 మాత్రమే ఉన్న నిమ్మకాయల ధరలు ఒక్క రోజులోనే రెట్టింపు అయ్యాయి. మార్కెట్‌లో నాణ్యమైన నిమ్మకాయలు మొదటి రకం లూజు బస్తా ధర రూ.2వేలు నుంచి రూ.3వేలు చొప్పున, రెండో రకం నిమ్మకాయలు లూజు బస్తా ధర రూ.1000 నుంచి రూ. 1900 చొప్పున, అదే పండ్లు రూ.1000 నుంచి రూ.1500 చొప్పున అమ్మకాలు రైతుల వద్ద నుంచి వ్యాపారులు పోటాపోటీగా కొనుగోళ్లు సాగాయి. ప్రస్తుతం నిమ్మకాయలను వ్యాపారులు ఆర్డర్లపై ఎగుమతి చేస్తున్నారు. బిహార్, ఝార్ఖండ్, రాంచీ, బొకారో, పట్నా తదితర ప్రాంతాలకు వ్యాపారులు, కొనుగోళ్లదారులు నిమ్మకాయలను పంపుతున్నారు. ధరలు బాగా ఉన్నా మార్కెట్‌కు కాయలు రావడం పూర్తిగా తగ్గిపోయాయి. దీంతోనే ధరలకు రెక్కలు వచ్చాయి. నిమ్మసాగు చేస్తున్న ప్రాంతాలలో ఐదు నెలలుగా వర్షాలు లేకపోవడంతో మెట్ట ప్రాంతంలోని నిమ్మ చెట్లు ఎండుముఖం పట్టాయి. సాగునీరు, సరిపడా లేకపోవడంతో చెట్లకు ఉన్న కాయలు, పిందెలు, రాలిపోతున్నాయి. దీంతో దిగుబడి అనూహ్యంగా పడిపోయింది.

ప్రస్తుతం దుకాణాలకు 10 నుంచి 30 బస్తాలులోపు మాత్రమే రైతులు తీసుకొని వస్తున్నారు. ఈకారణంగా కాయలు తగ్గడంతో ధరలు పెరిగాయి. రైతులు ఓ పక్క సంతోషం వ్యక్తం చేస్తున్నా, ఎండుతున్న నిమ్మ చెట్లు కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నమే చేస్తున్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టలేం

పాకిస్థాన్‌లోని రెండు ప్రధాన రాజకీయపక్షాలు బాధ్యతా రహితంగా వ్యవహరించాయి.చివరికి న్యాయస్థానం కూడా అదే రీతిలో వ్యవహరించడమే ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా పరిణమించింది. ప్రపంచ దేశాలలో ఇప్పుడున్న ప్రజాస్వామిక వ్యవస్థలు గొప్పవేమీ కాదు.కానీ ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం ఇంకా మెరుగైన ప్రజాస్వామ్యమే. ఇప్పుడు పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్నికాపాడుకోవలసింది ప్రజలే. పాకిస్థాన్ కథ మళ్ళా మొదటికి వచ్చింది. ప్రజా ప్రభుత్వం ఐదేండ్ల ఆయుష్షు తీరక ముందే అంతమైపోవడం అక్కడ సంప్రదాయంగా మారిపోయినట్టున్నది! అయితే ఈసారి సైన్యం తెరవెనుక ఉంటే, న్యాయవ్యవస్థ తన చేతులకు బురద అంటించుకున్నది. అవినీతి కేసులో పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు వ్యతిరేకంగా తీర్పు రావడంతో ఆయన పదవిని కోల్పోక తప్పలేదు. పనామా పేపర్స్ కుంభకోణం భారీ వివాదంగా మారి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేదశకు తీసుకుపోయింది. 2016లో పరిశోధనాత్మక పాత్రికేయుల అంతర్జాతీయ బృందం కోటి పదిహేను లక్షల డాక్యుమెంట్లను బయటపెట్టడంతో ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు ఇరకాటంలో పడ్డారు. పనామా దేశంలోని మొస్సాక్ ఫొన్సెకా అనే లా ఫర్మ్‌కు నుంచి ఈ పత్రాలు బయట పడటం వల్ల పనామా పేపర్స్ కుంభకోణంగా పేరు పొందింది. షరీఫ్ కొడుకులు హుస్సేన్, హసన్, బిడ్డ మరియం పేర బ్రిటిష్ వర్జీనియా ఐలాండ్స్‌లో మూడు డొల్ల కంపెనీలు నమోదై ఉన్నాయనే సమాచారం ఈ పత్రాలలో ఉన్నది. ఈ కంపెనీలు రెండున్నర కోట్ల డాలర్ల మేర లావాదేవీలు జరిపాయి. లండన్‌లోని నాలుగు అపార్ట్‌మెంట్‌లను తాకట్టుగా పెట్టి లావాదేవీలు జరిపినట్టు వెల్లడికావడంతో, షరీఫ్‌పై ఆరోపణలకు లండన్ ఆస్తులు కేంద్రబిందువుగా మారాయి. పనామా పేపర్స్ విషయమై షరీఫ్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. చివరికి ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నివేదిక షరీఫ్‌కు వ్యతిరేకంగా రావడంతో షరీఫ్ ప్రభుత్వం రోజులు లెక్కపెట్టుకుంటూ గడిపింది. సుప్రీం కోర్టు తీర్పు వ్యతిరేకంగా రావడంతో షరీఫ్ ప్రభుత్వం కూలిపోయింది. పాకిస్థాన్‌లో ప్రభుత్వాలు నిలకడగా ఉండవనేది మరోసారి ధ్రువపడ్డది. రాజకీయ వ్యవస్థ అవినీతిమయంగా మారడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్య. ప్రజాస్వామ్యం విజయవం తం కావాలంటే అన్ని వ్యవస్థలు బాధ్యతాయుతం గా పనిచేయాలె. ప్రజలు కూడా చైతన్యవంతులై ఉండాలె. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకుంటూనే ఈ మరింత మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నం జరుగాలె. కానీ ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగులపెట్టుకోకూడదు. ఇప్పుడు పాకిస్థాన్‌లో జరిగింది అదే. గతంలో బెనజీర్ భుట్టో ప్రభుత్వం పై కూడా అవినీతి ఆరోపణలు తీవ్రమై రాజకీయ సంక్షోభం తలెత్తింది. దేశాధ్యక్షుడు బెనజీర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన తరువాత 1997 ఎన్నికలలో షరీఫ్ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచారు. బెనజీర్ ప్రభుత్వాన్ని అర్ధంతరంగా దేశాధ్యక్షుడు రద్దు చేయకుండా, పదవీ కాలం అయిపోయే వరకు వేచి ఉంటే, ప్రజలే ఓడించేవారు. అవినీతి ఆరోపణలపై నిజాయితీగా న్యాయ విచారణ జరిపించాల్సింది. కానీ అవినీతి ఆరోపణలను రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి, ప్రభుత్వాలను కూలదోయడానికి ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుంది. ఇప్పుడు కూడా షరీఫ్ కుటుంబంపై ఆరోపణలు ఉంటే న్యాయవిచారణ జరిపి శిక్షించడంలో తప్పు లేదు. ఆధారాలతో రుజువు చేయలేకపోతే ప్రజల ముందుకు వెళ్ళి ఎన్నికలలో ఓడించాలె. కానీ సుప్రీంకోర్టు స్వయంగా దర్యాప్తు జరిపించింది. పైగా ఆ దర్యాప్తు బృందంలో సైనికాధికారులను నియమించింది. ప్రధాని షరీఫ్‌కు, సైన్యానికి ఇప్పటికే అధికారం కోసం కుమ్ములాట సాగుతున్నది. పాకిస్థాన్‌లో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకోవడానికి పొంచి ఉంటుందనేది తెలిసిందే. ఈ విషయం తెలిసి కూడా న్యాయస్థానం ప్రధానిపై సైనిక అధికారులతో దర్యాప్తు జరిపించకపోవలసింది. దీనివల్ల షరీఫ్‌ను తప్పు పడుతూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు విలువ లేకుండాపోయింది. ప్రజాప్రభుత్వాన్ని కాపాడవలసిన న్యాయస్థానం సైన్యానికి కొమ్ముకాసింది. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించడంలో అందరి బాధ్యతా ఉన్నది. సైనిక పాలనకు అంతం పాడి, దేశాధ్యక్షుడికి ఉన్న విశేష అధికారాలను తగ్గించి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించే ప్రక్రియ పాకిస్థాన్‌లో ప్రారంభమైన తరువాత, దేశాధ్యక్షుడు గులాం ఇషాక్ ఖాన్ సైన్యం మద్దతుతో పార్లమెంటును రద్దు చేశారు.

# బీజేపీకి జేడీయూ షాక్



న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీతో జేడీయూ పొత్తుపెట్టుకుని బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఇంతవరకు మౌనంగా ఉన్న ఆ పార్టీ సహ వ్యవస్థాపకులు శరద్ యాదవ్ ఎట్టకేలకు స్పందించారు. మహాకూటమి నుంచి వె%దొలిగి బీజేపీతో పొత్తుపెట్టుకున్న జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నిర్ణయాలపై గత కొన్ని రోజులుగా శరద్ యాదవ్ మౌనంగా ఉన్న విషయం తెలిసిందే.

సోమవారం రాజ్యసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన శరద్‌యాదవ్ బీహార్ రాజకీయాలపై మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఇటీవల జరిగిన పరిణామాలు దురదృష్టకరం. వాటిని నేను అంగీకరించబోను. రాష్ట్ర ప్రజలకు కావాల్సింది ఇది కాదు' అని అన్నారు.

కాగా, రెండేళ్ల మహాకూటమికి గుడ్‌బై చెప్పి.. నితీశ్ గతవారం బీజేపీతో పొత్తుపెట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో రాజీనామా చేసిన 24 గంటల్లోనే బీజేపీ మద్దతుతో మళ్లీ అధికారాన్ని దక్కించుకున్నారు నితీశ్ కుమార్. శాసనసభలో బలాన్ని నిరూపించుకుని మరోసారి సీఎం అయ్యారు.

# ఏడాది చివరికి 'ఎంఐ-17' ఒప్పందం పూర్తి



జుకోవ్‌స్కీ(రష్యా): ఎంఐ-17 మిలటరీ రవాణా హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందానికి సంబంధించి భారత్‌తో చర్చలు జరుపుతున్నట్లు రష్యా ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

ఈ ఏడాది చివరినాటికల్లా 48 ఎంఐ-17 చాపర్ల కొనుగోలు ఒప్పందం పూర్తవుతుందని తెలిపారు.

ఎంఐ-8, ఎంఐ-17 మోడల్స్‌కు చెందిన 300కు పైగా మిలటరీ హెలికాప్టర్లు భారత్ వద్ద ఉన్నాయని, మరో 48 ఎంఐ-17 హెలికాప్టర్ల కోసం రష్యాతో భారత్ చర్చలు జరుపుతోందని రోసోబోరాన్ ఎక్స్‌పోర్ట్స్ సీఈవో అలెగ్జాండర్ మైఖీవ్ తెలిపారు.

2008లో 80 ఎంఐ-17 చాపర్లను భారత్‌కు విక్రయిం చేందుకు ఒప్పందం కుదుర్చుకున్న రోసోబోరాన్ ఎక్స్‌పోర్ట్స్.. 2011-13లో వాటిని అందజేసింది. 2012-13లో మరో 71 చాపర్ల కోసం భారత్ మూడు అదనపు ఒప్పందాలు కుదుర్చుకుంది.

# చైనా శత్రుదుర్భేద్యం!



బీజింగ్: చైనా శత్రుదుతేద్యమైన దేశమని అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ధీమా వ్యక్తం చేశారు. తమపై యుద్ధానికి వచ్చే ప్రపంచంలోని ఏ దేశాన్నైనా ఓడించే సామర్థ్యం తమ ఆర్మీకి ఉందని అన్నారు. చైనా సైన్యం యుద్ధానికి సన్నద్ధంగా ఉండటాన్ని ఆయన ప్రశంసించారు. 23 లక్షల మంది సైనికులను కలిగిన చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) ప్రపంచంలోనే అతిపెద్దది.

1927 ఆగస్టు 1న మావో జెడాంగ్ నేత ృత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ(సీపీసీ) పీఎల్ఏను స్థాపించింది. అప్పటి నుంచి పీఎల్ఏ చైనా ప్రభుత్వం కింద కాకుండా సీపీసీ అధ్వర్యంలోనే పనిచేస్తోంది.

తాజాగా పీఎల్ఏ 90వ వార్షికోత్సవం సందర్భంగా మంగోలియాలోని ఝురిహెలో భారీ పరేడ్, ఆయుధాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనను జిన్‌పింగ్ తిలకించారు. 12 వేల దళాలు, 100కు పైగా యుద్ధ విమానాలు, 600 రకాల ఆయుధాలను ప్రదర్శించారు. వీటిలో సగం ఆయుధాలు కొత్తగా రూపొందించినవే. స్వల్ప, మధ్య, దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఛేదించగల ఐదు అణు, సంప్రదాయ క్షిపణులతోపాటు భారత సరిహద్దులో పరీక్షించారని చెబుతున్న కొత్త యుద్ధ ట్యాంకును కూడా ఈ ప్రదర్శనలో ఉంచారు.

**ఇంకా బలమైన ఆర్మీ అవసరం..**

సీపీసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కూడా అయిన జిన్‌పింగ్...సైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'సీపీసీ నాయకత్వం ఇచ్చే ఆదేశాలను మీరు విధిగా పాటించాలి. పార్టీ ఏం చెబితే అది చేయాలి. మనపైకి వచ్చే శత్రువు లందరినీ ఓడించగలమనే విశ్వా సం, సామర్థ్యం మన ఆర్మీకి ఉంది' అని అన్నారు.

ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న క్రమంలో చైనాకు మరింత బలమైన ఆర్మీ అవసరం ఉందనీ, పీఎల్ఏను ప్రపంచంలోనే ఉత్తమ ఆర్మీగా మలచాలని పేర్కొన్నారు.

## ఫేస్‌బుక్‌కు చాట్‌బోట్స్ షాక్, బెదిరిపోయిన ఉద్యోగులు

శాన్‌ఫ్రాన్సిస్కో: టెక్ దిగ్గజం ఫేస్‌బుక్‌కు చాట్‌బోట్స్ (ఇంటర్నెట్ ద్వారా మనుషులతో మాట్లాడటానికి ఉపయోగించే ఒక కంప్యూటర్ ప్రోగ్రామ్) షాక్ ఇచ్చాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాంకేతికతతో ఆ కంపెనీ తయారు చేసుకున్న చాట్‌బోట్స్ .. ఫేస్‌బుక్ ఉద్యోగులు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించాయి. అంతేకాదు అవి సొంతగా అభివృద్ధి చేసుకున్న భాషలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవడం ప్రారంభించాయి.

దీంతో అవాక్కవడం ఫేస్‌బుక్ ఉద్యోగుల వంతైంది.ఏం చేయాలో పాలుపోని చాట్‌బోట్స్ ఏఐను వెంటనే నిలిపేసింది ఫేస్‌బుక్. ఈ మేరకు ఓ అంత ర్జాతీయ పత్రిక కథనాన్ని ప్రచురించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ చాట్‌బోట్స్ ఫేస్‌బుక్ పరి శోధకుల మాట వినకుండా వాటి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించినట్లు చెప్పింది. దీంతో షాక్‌కు గురైన పరిశోధకులు వెంటనే ఆ ఏఐను నిర్వీర్యం చేశారని తెలిపింది.

అయితే, చాట్‌బోట్స్ ఫేస్‌బుక్ ఆఫీస్‌లోని కంప్యూటర్లకు ఎలాంటి హాని తలపెట్టలేదని వెల్లడిం చింది. ఫేస్‌బుక్ పరిశోధకులు డీఫాల్ట్‌గా ఇచ్చిన ఇంగ్లీష్ భాషను వదిలేసి తన సొంతగా అభివృద్ధి చేసు కున్న మరొక భాషలో సంభాషించడం మొదలుపెట్టినట్లు వివరిం చింది. పరిశోధకులు ఇంగ్లీష్‌లో మాట్లాడాలని ఏఐకు సూచిం చినా.. ఆ సూచనలను ఏఐ ఖతరు చేయలేదని వెల్ల డించింది.

# కవి సమయం

## డబ్బుకు లోకం దాసోహం

డబ్బు జబ్బు భలే ప్రమాదం
లోకమంతా డబ్బు చుట్టునే పరిభ్రమణం
డబ్బు తోనే జీవితమన్న భావన
డబ్బుంటేనే విజయమన్న ఆలోచనా ధోరణి
మానవులను మార్చేస్తోంది డబ్బు యంత్రాలుగా
అనుక్షణం డబ్బే లోకంగా బ్రతుకుతుంటే
మానవతా విలువలు, మమతానుబంధాలు
ఆప్యాయతలు, కుటుంబ విలువలు
అన్నీ అవుతున్నాయి సమాధి
డబ్బుకు లోకం దాసోహం
కాగితాల వెనుక మానవుల
స్వస్వరూపం మటుమాయం
నైతిక విలువలకు తిలోదకాలిచ్చి
అక్రమ మార్గాల వెంట సంపాదన బహు ప్రమాదం
ప్రతీ పైసా వెయ్యింతల కష్టాన్ని
వసూలు చేసి మరీ వెళుతుంది
సక్రమ మార్గమందు న్యాయార్జితం
లక్ష రెట్లు సుఖాన్ని తృప్తిని ఇస్తుంది
క్షణిక లోభాలకు తలొగ్గి
పేరాసతో డబ్బుకు కక్కుర్తి పడితే
అధ:మ పాతాళానికి పతనం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : శుద్ధ నవమి మ.12.39; విశాఖ మ.2.06; సా.వ.6.30ల 8.16 | మంగళవారం 01-08-2017

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విష యంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పు లు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టు బడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.



# లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

## సంకీర్తన

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలోచించ కుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజిం చాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటు న్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబు తున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శు క్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

SVR గోల్డ్ లోన్స్
మీ బంగారాన్ని బ్యాంక్/ప్రైవేటు సంస్థలలో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును.
Contact No:
75696 87774

శ్రీ దుర్గా మల్లేశ్వర ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయం
వివాహ విషయంలో ఆటంకములు ఎన్ని సంబంధములు చూసినా కుదరకపోవుట(స్త్రీలు, పురుషులు) సంతానం లేకపోవుట, వ్యాపార విషయంలో ఆందోళనలు, ఎంత కష్టపడినా ఫలితం లేకపోవుట, సమస్యల వలన సతమతమవుట, పైన ఉదహరించిన సమస్యలకు జాతక చక్రం వేసి, నాడీ పరీక్షించి, హస్త సాముద్రికం ద్వారా మీ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం చూపబడును.
కాలసర్ప దోషం, నాగదోషం, కుజదోషం, రాహుకేతువుల పూజ, వివాహ విషయములకు, అన్ని రకముల పూజలకు సంప్రదించవచ్చును.
పెళ్ళిరోజు, పుట్టినరోజు, మీ ఉద్యోగ విరమణ ఇలా మరే సందర్భంలో అయిన అన్నదానం చేయు భక్తులు ముందుగా సంప్రదించినచో అతి తక్కువ ఖర్చుతో అన్నదాన కార్యక్రమం జరిపించి మరియు మీ గోత్ర నామముపై విశేష పూజ జరుపబడును.
సూచన : ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని రావలెను.
హైస్కూల్ గ్రౌండ్ ఎదురుగా, దేవి పీఠం, కొత్తవలస, విజయనగరం జిల్లా.
9441126714
8331827714

# అవకాశాలు అందిపుచ్చుకుంటే ఉన్నత శిఖరాలు



గుంటూరు : అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని గుంటూరు అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు సూచించారు. కమ్మ విద్యార్థినుల వసతి గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో అర్బన్ ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినుల చదువులు ఆర్థిక స్థోమత లేక మధ్యలోనే ఆగిపోరాదనే ఉద్దేశంతో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి వసతి గృహం నిర్వహిస్తున్న కమ్మజన సేవా సమితి పాలకవర్గాన్ని అభినందించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను వినియోగించుకుని తమ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అప్పుడే తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చిన వారవుతారని తెలిపారు.

ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ బారిన పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఐపీఎస్‌లో శిక్షణ ఏవిధంగా ఉంటుందో వివరించారు. గుంటూరు పశ్చిమ వలయ డీఎస్పీ సరిత మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను కొందరు దుర్వినియోగం చేయడం బాధిస్తుందన్నారు. స్వేచ్ఛ ఇవ్వకపోతే ఇవ్వలేదని కుంగిపోతుంటారని, ఇస్తే పెద్దల మనసును బాధించే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలు, వారి ఇచ్చిన స్వేచ్ఛను సద్వినియోగం ఎంత మేరకు చేసుకుంటున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. తెలిసీ చేసే పొరపాట్లు, తప్పుల వల్ల దీవించాల్సిన తల్లిదండ్రుల చేతులు జోడించాల్సి వస్తుందన్నారు. ఆర్వీఆర్‌జేసీ కళాశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాస్.. ప్రేరణ, విలువలు, కిట్స్ కళాశాల ప్రిన్సిపల్ పి.బాబు.. విద్యార్థుల పాత్ర, కెరీర్ గైడెన్స్, విజ్ఞాన్ నిరుల కళాశాల ప్రిన్సిపల్ రాధిక.. విదార్థులు తల్లిదండ్రుల పాత్ర, చేబ్రోలు ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ హరిబాబు.. ఫేస్‌బుక్ లాభనష్టాలు, ఆధునిక టెక్నాలజీ వినియోగం, చిప్స్ కళాశాల ప్రిన్సిపల్ విద్యాధర్.. తల్లిదండ్రుల పాత్ర, ఆర్వీఆర్‌జేసీ కళాశాల అధ్యాపకులు మద్దినేని సుధాకర్.. సేవా కార్యక్రమాల గురించి తెలియజేశారు. సమితి కార్యదర్శి సామినేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గోరంట్ల పున్నయ్యచౌదరి, అధ్యక్షుడు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, కోశాధికారి వడ్లమూడి నాగేంద్రం, ఉపాధ్యక్షుడు కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణ, మల్లెల హరీంద్రనాథ్ చౌదరి, రావిళ్ళ వెంకటేశ్వరరావు, మర్రిపూడి సీతారామయ్య, కృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుపై విద్యార్థుల ఆసక్తి ఆంగ్లంపై అధికారుల అనురక్తి

ప్రొద్దుటూరు : మాతృభాషలో చదువుకున్నవారే సృజనశీలురుగా మారుతారని అనేక మంది విద్యావేత్తలు స్పష్టం చేసినా ప్రభుత్వం పురపాలిక పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలోనే చదవాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తోంది. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టుగా.. దేశ భాషలందు తెలుగు లెస్సగా పేరొందిన తెలుగుకు ప్రభుత్వం నుంచే సవాళ్లు ఎదురవుతున్నాయి. తల్లిదండ్రులు బాల్యం నుంచే ఆంగ్ల విద్యపై మోజు చూపటం వల్ల ఇప్పటికే తెలుగు చాలాచోట్ల కనుమరుగవుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుమాధ్యమంపై ఆసక్తి తగ్గిందని భావించి పుర, నగరపాలిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం కూడా ప్రవేశపెట్టింది. ఇంతకాలం తెలుగు, మాధ్యమాలు కొనసాగయి. ప్రస్తుతం ఈ విద్యా సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను కొనసాగించాలని అధికారులు చెబుతుండటంతో విద్యార్థులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కడప నగరపాలికలోని ఉన్నత పాఠశాలలకు తెలుగు పాఠ్యపుస్తకాలు అందించారు. పాఠశాలలు పునః ప్రారంభమై 50 రోజులవుతున్నా ప్రొద్దుటూరుకి మాత్రం తెలుగు మాధ్యమంలో పాఠ్యపుస్తకాలు అందించలేదు. దీంతో పాఠశాలల్లో తెలుగు మాధ్యమం ఉందోలేదో తెలియక పోవటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

## తట్టు, రుబెల్లా టీకాపై ర్యాలీ

కలసపాడు: తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమంపై కలసపాడులో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా తహసీల్దారు దుగ్గిరెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుంచి 9 నెలలు నిండిన చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయస్సు వారి వరకు ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, ఐసీడీఎస్, వైద్య, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు రాజేశ్వరమ్మ, సుగుణ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ మహేష్ సేవలు ఎనలేనివి

బాపట్ల : తొలి పోస్టింగ్ బాపట్ల డీఎస్పీగా వచ్చిన పి.మహేష్ ఉత్తమ పనితీరుతో పోలీసు శాఖలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పారని ఓఎస్డీ, బాపట్ల ఇన్‌ఛార్జి డీఎస్పీ కె.సుధాకర్ పేర్కొన్నారు. బాపట్ల నుంచి బదిలీపై గుడివాడ వెళ్లిన డీఎస్పీ మహేష్ అభినందన సభను ముత్తాయపాలెంలో ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో క్లిష్టమైన కేసుల్లో చాకచక్యంగా పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తెచ్చారన్నారు. రేపల్లె సీఐ పెంచల్‌రెడ్డి మాట్లాడుతూ డీఎస్పీ రూపొందించిన పక్కా ప్రణాళిక వల్లే కృష్ణా పుష్కరాలు ఎంతో విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. ఒత్తిడి లేకుండా అందరి చేత బాగా పని చేయించి సమర్థుడైన యువ డీఎస్పీగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. బాపట్ల గ్రామీణ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేసి పోలీసు అధికారులకు మార్గదర్శిగా నిలిచారన్నారు. సబ్ డివిజన్‌లో పోలీస్ శాఖ ప్రతిష్ఠ పెంచారన్నారు. డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ అందరి సహకారం వల్లే బాగా పని చేయగలిగానన్నారు. పుష్కరాలు, సూర్యలంక కార్తీకపౌర్ణమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇక్కడ ఎన్నో కొత్త విషయాలు నేర్చుకొన్నానని తెలిపారు. చుండూరుపల్లిలో రూ.4 కోట్ల చోరీ కేసును 24 గంటల్లో ఛేదించి మొత్తం సొమ్ము రికవరీ చేయటం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.డీఎస్పీ మహేష్‌ను డీఎస్పీ సుధాకర్, సీఐలు, ఎస్సైలు ఘనంగా సత్కరించారు. సీఐలు ఆంజనేయులు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

## పాటూరు చెరువులో బయల్పడిన పురాతన విష్ణుమూర్తి విగ్రహం

పాటూరు : నందలూరు మండలంలోని పాటూరు చెరువులో ఆదివారం పురాతన కాలంనాటి విష్ణుమూర్తి విగ్రహం బయల్పడింది. తొగురుపేటకు చెందిన రైతు నీటిపారుదల శాఖ అధికారుల అనుమతితో తన పొలానికి చెరువుమట్టిని తోలుకునేదుకు తవ్వుతుండగా ఈ రాతి విగ్రహం వెలుగు చూసింది. సుమారు మూడడుగుల ఎత్తు ఉన్న ఎర్రరాతిపై గధ, శంఖు, చక్రాలను ధరించిన విష్ణుమూర్తి ఆకారాన్ని మలిచారు. చెరువులో పూడిక మట్టి తవ్వకంలో పురాతన కాలంనాటి విగ్రహం బయల్పడిందన్న సమాచారాన్ని అందుకొన్న పాటూరు, ఎరిపాపాయగారిపల్లె గ్రామస్థులు భారీగా చెరువు వద్దకు వచ్చారు. విగ్రహానికి పూజలు చేశారు. ఎరిపాపాగారిపల్లె గ్రామస్థులు ఈ విగ్రహాన్ని సమీపంలోని కాసులగుట్టపై ఉన్న నరసింహస్వామి ఆలయం వద్ద ఉంచి పూజలు చేస్తామని ట్రాక్టర్‌లో తరలించే ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నాన్ని పాటూరు గ్రామస్థులు అడ్డుకొన్నారు. తమ వూరి చెరువులో లభించిన విష్ణుమూర్తిని తమ గ్రామంలోనే ప్రతిష్ఠించి పూజలు చేస్తామని చెప్పారు. తాత్కాలికంగా పాటూరు గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయానికి తరలించారు. ఈ విగ్రహాన్ని పాటూరు వీఆర్వో హరి, వీఆర్‌ఏ శివ పరిశీలించి తహసీల్దారుకు నివేదికను ఇచ్చారు. ప్రస్తుతం బయటపడిన విష్ణుమూర్తి విగ్రహం గతంలో పాటూరులో ఉన్న ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన విగ్రహమై ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు.

## మందకొడిగా సాగుతున్న బదిలీల కౌన్సెలింగ్

కడప : ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ తిప్పలు తప్పడం లేదు. ఒక అంచనా లేకుండా, పకడ్బందీ కార్యాచరణ రూపొందించుకోకుండా రోజూ వందల సంఖ్యలో జిల్లా నలుమూలల నుంచి ఎస్జీటీలను జిల్లా కేంద్రానికి రప్పించుకోవడం, సాంకేతిక సమస్యలు, అభ్యంతరాల పరిష్కారంలో ఆలస్యం, క్లారిఫికేషన్స్ అంటూ తదితర కారణాలతో వెనక్కి పంపడం, మరుసటి రోజు రమ్మనడం ఇబ్బందిగా మారింది. ప్రయాణాలు, గంటల తరబడి కౌన్సెలింగ్ కేంద్రం వద్ద నిరీక్షణ, పాయింట్లు కేటాయింపులో అవకతవకలపై అభ్యంతరాలు, వాటి పరిష్కారానికి ఎదురు చూపులు వెరసి ఉపాధ్యాయుల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. శనివారం రోజున 1 నుంచి 800 మంది వరకూ ఎస్జీటీలను కౌన్సెలింగ్‌కు రావాల్సిందిగా సమాచారం ఇచ్చారు. కేవలం 105 మందికి మాత్రమే నిర్వహిం చగలిగారు. 301 నుంచి 1500 వరకూ తుది జాబితాలో ఉన్న వారిని హాజరు కావాల్సిందిగా ఆదేశాలిచ్చారు.

మొత్తంగా వచ్చిన వారిలో సగం మందికి కూడా బదిలీలు నిర్వహించుకోలేని దుస్థితి నెలకొంది. సాంకేతిక సమస్యలు పదే పదే ఉత్పన్నమవడంతో ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. రాత్రి పొద్దు పోయే వరకూ కౌన్సెలింగ్ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# వైద్య విద్య కార్యక్రమాలతో ప్రయోజనం

### వైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు సుబ్బారావు



గుంటూరు : వైద్య విద్య కార్యక్రమాల వల్ల ఎన్నో నూతన విషయాలను తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుందని గుంటూరు వైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు సుబ్బారావు తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం సహకారంతో వైద్య కళాశాల ఫిజియాలజీ విభాగంలో వైద్య విద్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఈ జోన్ పరిధిలోని ఆరు వైద్య కళాశాలల విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ఆరోగ్య విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దీనివల్ల అనుభవమున్న బోధన నిపుణులు చెప్పే నూతన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థి వైద్యులంతా కలిసి చర్చించుకునే అవకాశం కలుగుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే వారికి ప్రయోజనమన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య మండలి ప్రతినిధి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ కార్య క్రమానికి హాజరయ్యే వారికి క్రెడిట్ అవర్స్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ఏపీ మెడికల్ కౌన్సెల్ వద్ద తమ డిగ్రీల నవీకరణకు ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతరం వైద్యులు వివిధ అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో మల్లేశ్వరమ్మ, శిల్ప, మంజుల, నందకుమార్, ఆరు వైద్య కళాశాలల నుంచి వచ్చిన బోధన నిపుణులు, విద్యార్థి వైద్యులు పాల్గొన్నారు

# వైకాపాలో చేరే ప్రసక్తే లేదు

వేంపల్లె : భాజపాను వీడి వైకాపాలో చేరే ప్రసక్తే లేదని భాజపా నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. వేంపల్లెకు వచ్చిన ఆయన పాపఘ్నిలో ఉన్న అలిరెడ్డిపల్లె, తువ్వపల్లె మట్టి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా భాజపా నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ దేశం వెంకటసుబ్బారెడ్డి నేతృత్వంలో తువ్వపల్లె, అలిరెడ్డిపల్లె వాసులు ఆయన్ను కలిసి పాపఘ్నిపై వంతెన నిర్మాణానికి సహకరించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా తమ గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం లేదన్నారు. పాపఘ్నిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.30.50 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయని, వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని వారు కోరారు. నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాలి హరిప్రసాద్, బీజవైఎం జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సారస్వత వికాసంలో
# మట్లిరాజుల పాత్ర ప్రశంసనీయం

కడప : జిల్లాలో సారస్వత, పర్యటక వికాసానికి కృషి చేసిన రాజులలో ఎన్నదగిన వారు మట్లిరాజులని తితిదే ప్రచురణల విభాగం కన్సల్టెంట్ విద్వాన్ కట్టా నరసింహులు అన్నారు. స్థానిక సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నెలనెలా మనజిల్లా పర్యటక ప్రాంతం అనే కార్యక్రమానికి కొండూరు పిచ్చమ్మ వెంకట రాజు స్మారక సంస్థ అధ్యక్షులు జనార్దన రాజు శ్రీకారం చుట్టారు. తొలుత మట్లిరాజులు పర్యటక అభివృద్ధి అనే అంశంపై కట్టా నరసింహులు ప్రసంగించారు. ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయ నిర్మాణంలో మట్లి రాజుల పాత్ర ఉందన్నారు. తిరుపతిలో సైతం ఆలయ నిర్మాణానికి వీరు కృషిచేసినట్లు చరిత్ర తెలుపుతోందన్నారు. కడప జిల్లా పర్యటకం ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురౌతోందని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ బాధ్యులు డాక్టర్ మూలమల్లికార్జునరెడ్డి, అధ్యాపకులు బాలకొండ గంగాధర్ ఆందోళన వ్యక్తం చేశారు. సాహిత్యం-పర్యటకం జిల్లా గొప్పదనాన్ని విశదం చేస్తున్నాయని రచయిత మధుసూదన్ అన్నారు. పర్యటక వికాసానికి దోహదం చేసే అవకాశం తమకు ఈ విధంగా లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు నిర్వాహకులు కొండూరు జనార్ధన రాజు ఆనందం వ్యక్తం చేశారు. పర్యటక ప్రచారం చేస్తే యువతకు జిల్లాలోని పర్యటక ప్రాంతాల ఉనికి లోకానికి తెలిసినట్లవుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు పర్యటక ప్రేమికులు పాల్గొన్నారు. ప్రసంగకర్త కట్టానరసింహులును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

కడప కవులది సాహిత్యంలో ఒక ప్రత్యేక స్థానం. అందులోనూ వృత్తిరీత్యా వైద్యులుగా ఉండి రచనా వ్యాసంగం చేసిన రచయిత చైతన్యం వైవిధ్యమైంది. చిన్నపిల్లల వైద్య నిపుణులైన డాక్టర్ ఆవుల రామచంద్రయ్య రచనలు సామాజిక స్పృహ కలిగినవని విద్వాన్ కట్టా నరసింహులు అన్నారు. స్థానిక సీపీ బ్రౌన్ కేంద్రంలో నెలనెలా మన జిల్లా సాహిత్యం కార్యక్రమంలో భాగంగా ఆయన డాక్టర్ ఆవుల రామచంద్రయ్య- జీవితం సాహిత్యం అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన చేసిన రచనలు ఎనిమిదన్నారు. అందులో అది ఆధ్యాత్మికమైనా, సమకాలీనాంశమైనా సామాజిక స్పృహ స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. ఆయన రచించిన విశ్వభారతి మరో వేయి పడగలు అనవచ్చన్నారు. కార్యక్రమంలో వైవియు ప్రిన్సిపల్ ఆచార్య సత్యనారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల రామచంద్రయ్య, వైద్యులు మల్లెమాల వేణుగోపాల్‌రెడ్డి తదితర సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రధాని ధ్యేయం

### కేంద్రం మాజీ మంత్రి పురందేశ్వరి





పులివెందుల : దేశ ప్రగతికి వెన్నెముకగా నిలిచే రైతన్నలను రాజులుగా చూడాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ ధ్యేయమని కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి పేర్కొన్నారు. రైతులు, పేదలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో చరిత్రలో ఎవరూ అమలుచేయని రీతిలో 150 రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత భాజపాకే దక్కుతుందని చెప్పారు. పులివెందులలోని విద్యాధరి పాఠశాల అధినేత భానుప్రకాశ్ భాజపాలో చేరారు. ఈసందర్భంగా స్థానిక సరస్వతీ విద్యామందిరం ఆవరణలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత భాజపాలో చేరిన భానుప్రకాశ్, సునీల్, శిరీషకు పురందేశ్వరి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగంతోనే పార్టీ అంచెలంచెలుగా విస్తరిస్తూ తిరుగులేని స్థితికి ఎదిగిందని చెప్పారు. మూడేళ్ల పాలనలో ప్రపంచమంతా భారతదేశం వైపు తిరిగి చూసేలా సమర్థ పాలనను మోదీ అందిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ వనరులతోనే రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆమె గుర్తు చేశారు. మన రాష్ట్రానికి సంజీవని లాంటి పోలవరం ప్రాజెక్టుకు జాతీయహోదా ఇచ్చిందని.. నిర్మాణాలు పూర్తి చేసేందుకు కావాల్సిన నిధులను ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. హంద్రీనీవా కాలువలు వెడల్పు చేయడం మంచిదేనని.. ముందు రాయలసీమలోని ప్రతి చెరువు, కుంటకు నీరు సరఫరా చేసేందుకు తోడ్పడే పిల్లకాలువల పూర్తిపై దృష్టిపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవుపలికారు. రాష్ట్ర మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో అధికంగా సభ్యత్వ నమోదు చేసిన పార్టీ భాజపానే అన్నారు. భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. పట్టిసీమ ద్వారా రాయలసీమకు సాగునీరు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకల్భాలు పలికిందని.. ఎక్కడ నీరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. గండికోటకు 26 టీఎంసీలు నీరు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పుష్పాల శ్రీనాథరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా రైతులను ఆదుకోవాలని కోరారు. స్థానిక కడప మార్గంలోని హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన భాజపా కార్యాలయాన్ని ఈసందర్భంగా పురందేశ్వరి ప్రారంభించారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, తదితరులతో కలసి ఆమె పూజలు చేశారు. రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి ఆమెను కలసి ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుకు సహకరించాలని వినతిపత్రం సమర్పించారు. భాజపా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, భాజపా పట్టణ అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ ఎస్జీటీ ఉపాధ్యాయులకు ముగిసిన కౌన్సెలింగ్



కడప : కడప జిల్లా పరిషత్ ఆవరణలోని పాత సమావేశ హాలులో ఉర్దూ ఎస్జీటీ ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ ముగిసింది. మొత్తంగా 255 మందికి కౌన్సెలింగ్ జరిగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 10.30 గంటలకు మొదలైంది. 12 గంటల సమయంలో తుది జాబితాలో 17 ఖాళీలను చూపలేదంటూ పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉర్దూ ఎస్జీటీ ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శైలజతో పాటు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులతో వాగ్వాదానికి దిగారు. కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని, 17 ఖాళీలను చూపాల్సిందేనని పట్టుబట్టారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను అక్కడ నుంచి బదిలీలు చేస్తే, ఆయా పోస్టులను ఖాళీలుగా చూపిస్తే పాఠశాలలు మూతబడే అవకాశం ఉందనీ అందుకే వాటి బాగుకోరే ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు 17 ఖాళీలను అలాగే ఉంచామని జిల్లా విద్యాశాఖాధికారి శైలజ సమాధానం ఇచ్చారు. అన్ని జిల్లాల్లో ఇదే విధానాన్ని అవలంభిస్తున్నారని వివరించారు. సంఘాల నాయకులు, ఉర్దూ ఎస్జీటీ ఉపాధ్యాయులు అందుకు సానుకూలంగా స్పందించకపోవడంతో ఆ సమయంలో మధ్యాహ్నం 2 గంటలకు బదిలీలను వాయిదా వేశారు. రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి మరోమారు నిర్ణయం చెబుతానని డీఈవో బదులిచ్చారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి కౌన్సెలింగ్ తిరిగి ప్రారంభించారు. 17 ఖాళీలు చూపి బదిలీలు నిర్వహిస్తే ఆయా ఉర్దూ పాఠశాలలకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం యథాతథంగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని డీఈవో చెప్పారు. అనంతరం బదిలీల కౌన్సెలింగ్ సజావుగా జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శైలజ ఆధ్వర్యంలో ఉప విద్యాశాఖాధికారులు జిలానీబాషా, నాగమునిరెడ్డి, వీరపునాయునిపల్లె జాఫర్ సాధిక్ తదితరులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

# కిడ్నీలో రాళ్లను కరిగించే కొత్తిమీర

ఈ మధ్య కాలంలో ఎక్కువమందిని ముఖ్యంగా వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో కిడ్నీలో రాళ్లు ప్రధానమైనది. ఇంతకుముందు ఈ సమస్య 40 ఏళ్ళు పైబడిన వారిలోనే ఎక్కువగా కనిపించేది, ప్రస్తుతం 25 ఏళ్ళ యువకులు కూడా కిడ్నీ సమస్యలతో ఆసుపత్రుల వెంట తిరుగుతున్నారు. సరైన తిండి, నిద్రలేమితో ముఖ్యంగా సరిపడినన్ని నీళ్లు తాగక పోవడం, మసాలాలు ఎక్కువగా ఉండే తిండి తినడం వల్ల యువత ఏర్పడుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. కిడ్నీలో రాళ్ల సమస్యని తగ్గించుకోవడానికి, టాబ్లెట్లు, ఆపరేషన్ల కంటే సహజ పద్ధతులే ఆరోగ్యానికి మంచివని సూచిస్తున్నారు, మన దగ్గర కిడ్నీలో రాళ్ల సమస్యకి సహజ ధోరణిలో చాలా పద్ధతులు ఉన్నాయి, అందులో ఎక్కువమంది ఉపయోగించే చిట్కా కొత్తిమీర రసం. సాధారణంగా మనం కొత్తిమీరని కూరలలో రుచి కోసం వాడుతాం, ఆ కొత్తిమీర ఆకులలో చాలా పోషకాలు ఉన్నాయి. ముందుగా చిన్న చిన్న ముక్కలుగా కొత్తిమీర ఆకులను కత్తిరించాలి. ఆ ముక్కలను శుభ్రంగా కడిగి కొంత నీటిలో వేసి 10 నిమిషాలపాటు మరిగించాలి. అనంతరం ఆ నీటిని ఫిల్టర్ చేసి సీసాలో భద్రపరుచుకోవాలి ప్రతి రోజు ఒక గ్లాసు ఆ రసాన్ని తాగడం వల్ల ఆ రసంలోని పోషకాలు కిడ్నీలలో రాళ్లుగా పేరుకపోయే లవణాలని కరిగిస్తాయి, ఈ చిట్కాని ఆయుర్వేద వైద్యంలో కూడా ఉపయోగించేవారు. వైద్యం పేరుతో కొన్ని వేల రూపాయలని ఖర్చు చేసే బదులు మార్కెట్ లో 10 రూపాయల కొత్తిమీరతో సహజ పద్ధతిలో కిడ్నీలని శు భ్రపరుచుకోవడం మన ఆరోగ్యానికి కూడా చాలా మంచిది అంటున్నారు నిపుణులు.






# కిడ్నీలు ఫెయిలైతే?

మన శరీరంలో అతిముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు (మూత్రపిండాలు) జీవనక్రియల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, ఇతరత్రా కారణాల వల్ల కిడ్నీ సంబంధ సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రతి యేటా 17శాతం కిడ్నీ సంబంధ సమస్యలు పెరుగుతున్నట్లు అంచనా.



**యురినరీ ఇన్‌ఫెక్షన్......**

మూత్రం పోసే టప్పుడు మంటగా ఉండటం, మాటి మాటికి యూరిన్ రావడం, బొడ్డు కిందభాగంలో నొప్పి, జ్వరం రావడం యురినరీ ఇన్‌ఫెక్షన్ ముఖ్యలక్షణాలు. దీన్ని మందులతో పూర్తిగా నయం చేయవచ్చు. ముఖ్యంగా పిల్లలలో దీనికి చికిత్స ఇస్తున్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు పాటించడం అవసరం. చికిత్స ఇవ్వడం ఆలస్యం చేసినా, సరైన చికిత్స ఇవ్వకపోయినా కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది.

**డయాలసిస్......**

శరీరంలో రెండు కిడ్నీలు పాడైపోయినప్పుడు శరీరంలో అనవసరమైన, విసర్జించబడిన పదార్థాలు, నీటి పరిణామము ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని బయటకు పంపించే ప్రక్రియను డయాలసిస్ అంటారు.

**మిషన్ ద్వారా రక్తాన్ని శుద్ధి చేయడం (హిమోడయాలసిస్).....**

ఈ పద్ధతిలో హీమోడయాలసిస్ అనే మిషన్ సాయంతో కృత్రిమ కిడ్నీ (డయలైజర్)లో రక్తాన్ని శుద్ధి చేస్తారు. మిషన్ సాయంతో రక్తాన్ని శుభ్రపర్చి తిరిగి శరీరంలోకి పంపుతుంటారు. రోగి ఆరోగ్యకరంగా ఉండటానికి వారానికి రెండు లేక మూడు సార్లు డయాలసిస్ చేయాల్సి ఉంటుంది.

హీమోడయాలసిస్ చేసుకునే సమయంలో మంచంపై ఉండగానే రోగి ఆహారం తీసుకోవడం, టీవి చూడటం వంటి పనులు చేసుకోవచ్చు. ప్రతి సారి డయాలసిస్ చేసుకునేందుకు 4గంటల సమయం పడుతుంది.

ప్రతీ సంవత్సరం మార్చి-10న వరల్డ్ కిడ్నీడేను జరుపుకుంటాం. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యసంస్థ పిల్లల్లో కిడ్నీ సంబంధ సమస్యలు - ప్రజల్లో అవగాహన" అనే అంశాన్ని థీంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారు. వీరిలో చిన్నపిల్లలు కూడా ఉన్నారు.

పిల్లల్లో పుట్టుకతో వచ్చే కిడ్నీ సంబంధ సమస్యలు, ఇతర కిడ్నీ సంబంధ సమస్యలను మొదట్లోనే గుర్తిస్తే చికిత్సను అందించడంతో వారు ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు అవకాశముంటుంది. పిల్లల్లో కిడ్నీ సంబంధ అనారోగ్యాలు వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. సాధారణ ఇబ్బందుల నుంచి మొదులుకొని ప్రాణహాని వరకు దారితీయవచ్చు. చిక్కుడు గింజ ఆకారంలో ఉండే రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఇవి కడుపులో వెనుక భాగంలో వెన్నెముకకు ఇరువైపులా ఛాతికి కింది భాగంలో ఎముకల మధ్య సురక్షితంగా ఇమిడి ఉంటాయి. ప్రతీ వ్యక్తిలో కిడ్నీ సాధారణంగా 10సెంటీమీటర్ల పొడవు, 5సెంటీమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని బరువు 150 నుంచి 170 గ్రాముల వరకు ఉంటుంది. కిడ్నీలు శరీరంలోని రక్తన్ని శుద్ధిచేసి వ్యర్థాలను మూత్రవిసర్జన ద్వారా బయటకు పంపుతుంది. వీటితో పాటు శరీరంలో నీటిసమతుల్యత, బ్లడ్ ప్రెషర్, రక్తపు గడ్డలు, కాల్షియం నియంత్రణ చేస్తుంది. మనశరీరంలో ప్రతి రెండు నిమిషాలకు రెండు కిడ్నీలలో 1200 మి.లీ. రక్తం శుభ్రమవుతుంది. 24 గంటల్లో సుమారు 1700 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది.

**కిడ్నీ వ్యాధి లక్షణాలు.......**

- ఉదయం నిద్రలేచిన వెంటనే కళ్ళు వాచి ఉండటం
- ఆకలి తక్కువగా ఉండటం, వాంతులు, వికారంగా అనిపించడం
- రాత్రిళ్ళు ఎక్కువగా మూత్రవిసర్జనకు వెళ్ళాల్సి రావడం
- చిన్న వయస్సులోనే రక్తపోటు వ్యాధి ఉండటం
- కొంచెం నడిచే సరికి ఆయాసం, నీరసంగా అనిపించడం
- 6 సంవత్సరాల తరువాత కూడా మంచంపై మూత్రవిసర్జన చేయటం
- మూత్రవిసర్జన సమయంలో మంట, చీము, రక్తం రావటం, మూత్రం బొట్లు బొట్లుగా రావటం.
- కడుపులో పుండ్లు అవటం, కాళ్ళు, నడుములో నొప్పులు కలగటం వంటి లక్షణాలు సాధారణాలుంటే కిడ్నీ సంబంధ వ్యాధిగా గుర్తించి పరీక్షలు చేయించుకోవాలి.

## బట్టతల రాకుండా కాపాడే సహజ సిద్ధమైన ఉపాయాలు...

సాధారణంగా వెంట్రుకలు రాలిపోతున్నాయి అని చాలామంది అంటుండం వింటుంటాం. తల్లో దువ్వెన పెడితే చాలు వెంట్రుకలు విపరీతంగా రాలిపోతున్నాయి, బట్టతల వచ్చేస్తుందేమో అని బాధపడే మగవారి సంఖ్య పెరిగిపోయింది ఈ మధ్య. దాంతో బట్టతల రాకుండా నివారించుకునేందుకు ఎంతో ఖర్చు పెట్టి సెలూన్ల చుట్టూ తిరిగి హెయిర్ ట్రీట్‌మెంట్‌లు తీసుకుంటున్నారు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేయించుకుంటున్నారు. అసలు కారణాన్ని తెలుసుకోకుండా ఇలాంటి ప్రయత్నాలు ఎన్ని చేసినా వృథానే.

అందులోను జుట్టు రాలడాన్ని నియత్రించేందుకు డబ్బులుపోసి పార్లర్లకు పరిగెత్తక్కర్లేదు. ఇంట్లోనే చేసుకునే ఎన్నో మంచి చిట్కాలు ఉన్నాయి. ముందుగా జుట్టు రాలడానికి కారణాలు తెలుసుకుని ఆ తరువాత వాటికి తగ్గ రెమెడీలు పాటిస్తే చాలు బట్టతలకు దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.

పోషాకాహారం తీసుకోకపోవడం, విటమిన్, జన్యు లోపాలు, అధిక ఒత్తిడి, ఆందోళన, ఇబ్బందులు, టె%ఫాయిడ్, రక్తహీనత, విరేచనాలు, కామెర్ల వంటి దీర్ఘకాల అనారోగ్యాల వంటివి జుట్టు రాలడానికి కారణాలవుతాయి. వీటితోపాటు రక్త సరఫరా సరిగా లేకపోవడం, తల సరిగా శుభ్రం చేసుకోవడం వంటివి కూడా కారణాలే. జుట్టు రాలకుండా ఇంట్లోనే పాటించే కొన్ని జాగ్రత్తలు మీకోసం...వీటిని అనుసరించి బట్టతల బారిన పడకుండా జాగ్రత్తపడొచ్చు.

1. రోజూ ఉదయాన్నే ఒక ఉసిరి కాయ తినాలి.

2.. ప్రతిరోజూ రాత్రి ఐదు బాదం గింజలను నానపెట్టి వాటిని తెల్లవారి ఉదయాన పొట్టు తీయకుండా తినేయాలి.

3. ఒక గిన్నెడు మొలకెత్తిన గింజలు తినాలి. ప్రొటీన్ల కోసం ప్రతిరోజూ ఒక గుడ్డు తినాలి. కోడి కూర కూడా తినాలి.

4. స్ట్రాబెర్రీలు, అరటిపండ్లు, యాపిల్స్, మామిడి పండ్లు, సపోట, ద్రాక్షలను రోజూ రెండు లేదా మూడు పళ్లు తింటే మంచిది.

5. ఉదయాన్నే అవిసె గింజలు నానపెట్టిన ఒక గ్లాసు మంచి నీటిని తీసుకోవాలి. అవిసె గింజల్లో ఒమెగా 3 ఆమ్లాలు ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

6. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. రోజూ ఎనిమిది నుంచి పది గ్లాసుల నీళ్లు తప్పక తాగాలి. ఇవి జుట్టుకి కావలసిన పోషకాలను అందిస్తాయి.

7. టీ, కాఫీలు తగ్గించాలి. పూర్తిగా మానేస్తే మంచిది. అలాగని టీ, కాఫీ ప్రియులు నోరు కట్టేసుకోలేరు కాబట్టి రోజుకి రెండు గ్లాసుల వెన్న తీసిన పాలు తాగితే ఎంతో లాభం.

8. వారానికి ఒకసారి మెంతి గింజల గుజ్జును మాడుకు పట్టించి అరగంట తరువాత తల శుభ్రం చేసుకోవాలి. అలాగే పరగడుపున మెంతులు నానపెట్టిన నీళ్లు తాగాలి.

9. కూరగాయలు ఎక్కువగా తీనాలి. పాలకూర ఎంత ఎక్కువగా తింటే అంత మంచిది. చేపలు, కోడి, గుడ్లు వాడకం పెంచితే జుట్టు బాగుంటుంది. రెడ్ మీట్‌కి దూరంగా ఉండాలి.

10. తలస్నానం చివర్లో ఒక టీ స్పూను నిమ్మరసంతో కడిగేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తూ ఉంటుంది. చుండ్రు రాదు.

## మీ పిల్లలలో సృజనాత్మకత త్వరగా పెంచండి!

పిల్లలు చిన్న వయసులో వుండగానే వారిలో ఆలోచనా పరిధి పెరుగుతుంది. ఆటపాటలతో, మంచి విద్యాబుద్ధులతో వీరిలో సృజనాత్మకత పెంచవచ్చు. మీ చిన్నారులకు చిన్నతనంనుండే తమలోని ఊహా శక్తిని అధికం చేసుకునేందుకు అవకాశం ఇవ్వండి. వారి మనసులలోని విషయాలను ఊహలను ఏ రకంగా పెంచి వారిని స్వతంత్రులుగాను మంచి పౌరులుగాను తీర్చిదిద్దడమెలా? అనేది పరిశీలిద్దాం.

***ఒక కథ చెప్పండి*** - ఊహా శక్తి పెరగటానికి గాను పిల్లలకు కథలు చెప్పాలి. సాధారణంగా పిల్లలకు కథను మించిన సాధనం లేదు. కథలే పిల్లలకు ప్రపంచం అంటే ఏమిటో తెలియజేస్తాయి. బొమ్మలు, విద్యాపర ఛార్టులు, ఇతర ఆటవస్తువులు, వంటివి పిల్లలకు మంచి అనుభవాలను అందిస్తాయి. రోజులో జరిగే చర్యలను కథలద్వారా వివరించండి. పిల్లల ఆసక్తిని నిర్మాణాత్మకంగా మలచాలి. ప్రతి కథా ఆసక్తికరం గా చేయవచ్చు. అవి వారికి పెయింటింగ్, కుకింగ్ మొదలైన విషయాలను తెలియజేస్తాయి.

***ముగింపు*** - పిల్లలకు కథ అంతా చెప్పిన తరువాత కథ ముగింపు ఆలోచించి వారినే చెప్పమనాలి. అపుడు వారిలో ఊహా శక్తి పెరుగుతుంది. ముగింపులకు కూడా ప్రత్యామ్నాయాలు సూచించమనాలి. ఉదాహరణకు డినోసార్ జంతువులు మనం కూర్చున్న థియేటర్ లోకి వస్తే ఏం చేస్తావని ప్రశ్నించాలి.


## భూమిని పోలిన మూడు గ్రహాల గుర్తింపు



బ్రస్సెల్స్ : భూమిని, సౌర వ్యవస్థలోని మరొకొన్ని గ్రహాలను పోలిన మూడు కొత్త గ్రహాలను బెల్జియంకు చెందిన లీజ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు కొనుగొన్నారు. నివాసానికి అనుకూలంగా ఉన్నట్టు భావిస్తున్న ఈ గ్రహాలను ట్రాపిస్ట్ 1 అనే ఓ చిన్న నక్షత్రానికి సమీపంలో గుర్తించినట్టు మైఖెల్ గిల్లాన్ అనే పరిశోధకుడు వెల్లడించారు. సౌర వ్యవస్థలోని గ్రహాల్లో జీవం ఉందని చెప్పడానికి ఈ మూడు గ్రహాలు చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. భూ ఉపరితలంపై కనిపించే వాతావరణ పరిస్థితులు, జీవం ఉండే గ్రహాల కోసం ఐదేండ్లుగా అన్వేషిస్తున్నామన్నారు. తాము గుర్తించిన ఈ మూడు గ్రహాల్లో ఒక్కో గ్రహం కక్ష్య కాలం 1.5 రోజులు, 2.4 రోజులు, 10 రోజులు ఉన్నట్టు గుర్తించామని గిల్లాన్ తెలిపారు. మరో దఫా అధ్యయనానికి సిద్ధమవుతున్నామని, ఆ పరిశోధనలో వెల్లడయ్యే విషయాలు చాలా ఆసక్తిని కలిగిస్తాయన్నారు.

ఇందుకోసం 2018లో జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్‌ను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. చీలిలో ఉన్న ఇంటర్నెట్ ఆధారిత టెలిస్కోప్ ద్వారా ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నాం. సౌర కుటుంబంలోని వాతావరణాన్ని మరో రెండేండ్లు అధ్యయనం చేయనున్నాం. ప్రస్తుతం గ్రహాల ద్రవ్యరాశిని కొలిచే అంశంపై దృష్టిపెట్టాం అని పరిశోధకులు తెలిపారు.

## పురుషుల్లో కొవ్వు తగ్గాలంటే ఇవి పెట్టండి?



పురుషులు సాధారణంగా కఠినమైన ఆహార ప్రణాళికలు ఆచరించరు. బదులుగా మేము వ్యాయామాలు చేస్తూ బరువు తగ్గించుకుంటామంటారు. కఠినమైన ఆహార నియమాలు పాటించలేనివారు తమ అదనపు కొవ్వు తేలికగా కరిగించుకొని స్మార్ట్ అయిపోవాలంటే క్రింద పేర్కొన్న ఆహారాలు సహకరిస్తాయి.

ఆపిల్స్ - రోజుకు ఒక ఆపిల్ తింటే....డాక్టర్ అవసరం లేదంటారు. అది నిజమే. మీరు ఆరోగ్యంగా వుండాలంటే బరువు తగ్గాలంటే ప్రతిరోజూ మీ ఆఫీస్ కు వెళ్ళేటపుడు ఒక ఆపిల్ తినేయండి. ఆపిల్ ను పాలు లేదా పెరుగుతో జతచేసి కూడా తింటే రుచి మరింత పెరుగుతుంది. ఆపిల్ మీ రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు తగ్గించటమే కాదు కరిగే పీచు కూడా కలిగి వుంటాయి. ఆపిల్స్ లో వుండే పెక్టిన్ శరీరంలోని అధిక నీటిని, కొవ్వును పీల్చేస్తుంది. అంతేకాదు ఆపిల్ మీకు తినాలనే వాంఛను కూడా తగ్గించి కొవ్వు కరిగేందుకు తోడ్పడుతుంది.

నిమ్మ పండు - నిమ్మ పండ్లలో విటమిన్ సి అధికం శరీరంలోని కేలరీలు ఖర్చు చేస్తుంది. పురుషులు నిమ్మ, ఆరెంజ్, బెర్రీ, ద్రాక్ష వంటి పండ్లు తింటే అదనపు కొవ్వు కరిగి పోతుంది. నిమ్మ బరువును సహజంగా తగ్గిస్తుంది.

గ్రీన్ టీ - చాలామంది కేఫైన్ బరువు వేగంగా తగ్గిస్తుందంటారు. ఆఫీసులో ఒకసారి కాఫీ తాగేసి బరువు తగ్గుతామని పురుషులు భావిస్తారు. రీసెర్చి మేరకు కాఫీ గుండె తీరును వేగం చేస్తుంది. కొవ్వు వేగంగా కరిగిస్తుంది. అయితే, కేఫైన్ తో పోలిస్తే గ్రీన్ టీ అధిక ప్రయోజనం. బరువు తగ్గిస్తుంది. ఆకలి నియంత్రిస్తుంది ఆరోగ్యంగా వుండేలా చేస్తుంది. బరువు తగ్గటమే కాక, ఈ హెర్బల్ టీ మీ చర్మానికి, వెంట్రుకలకు కూడా చాలా మంచిది. మరి ఒత్తిడితో జుట్టు ఊడుతుంటే, మీరు నల్లబడిపోతుంటే గ్రీన్ టీ తాగండి.

బాదం పప్పులు -బాదం పప్పు, వాల్ నట్, అప్రికాట్ వంటివి మంచి కొవ్వు కలిగించి, మంచి కొల్లెస్టరాల్ ఇస్తాయి. ఆకలి నియంత్రించాలన్నా, కడుపు నిండుగా వుంచుకోవాలన్నా ప్రతిరోజూ గుప్పెడు బాదంపప్పులు తినండి.

గుడ్లు - మీరు మాంసాహారి అయితే, గుడ్డును పూర్తిగా మీ బరువు తగ్గేందుకు వినియోగించండి. గుడ్లు ఆరోగ్యమే కాదు తేలికగా కడుపు నింపుతాయి. వాటిని ఉడికించి లేదా అతికొద్ది నూనెలో వేయించి ప్రతిరోజూ బ్రేక్ ఫాస్ట్ గా తినండి. గుడ్లను వెన్నతీసిన పాలతో కూడా తినవచ్చు.

ఈ అయిదు రకాల ఆహారాలు పురుషులలో కల అధిక శరీర కొవ్వును కఠినమైన ఆహార ప్రణాళికలు ఆచరించకుండానే కరిగిస్తాయి. కనుక ఈ ఆహారాలు మీ ఆహారాలలో చేర్చి ఆరోగ్యంగా, చురుకుగా, ఫిట్ గా వుండేలా చేసుకోండి.

# ఒత్తిడి నివారణకు..

**ఆహారపు అలవాట్లు, అధిక శ్రమ వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దానివల్ల అనేక రుగ్మతలు ఎదురవుతాయి. ఒంట్లో ఇమ్యూనిటీ పవర్ తగ్గిపోతుంది. నాడీవ్యవస్థ దెబ్బతింటుంది. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే.. వజ్రాసనం, శుప్తవవ్రూజాసనం, పరిపూర్ణ వజ్రాసనం వేస్తే సరిపోతుంది. ఒత్తిడుల నుంచి దూరం కావచ్చు.**



**వజ్రాసనం :**

రెండు కాళ్లూ ముందుకు చాచి దండాసనంలో కూర్చోవాలి. ఇప్పుడు ఒక్కోకాలు వెనక్కి తీసుకెళ్లి జఘన భాగం కిందుగా ఉంచాలి. రెండు పాదాల పెద్ద వేళ్లు ఒకదాని మీదుగా ఒకటి వచ్చేట్లు ఉంచి పాదాల మధ్యన ఉన్న ఖాళీలో కూర్చోవాలి. వెన్ను నిటారుగా ఉంచాలి. ఊపిరి మామూలుగా పీల్చుకోవాలి. చేతులు కాళ్లమీద ఉంచాలి.

**శుప్త వజ్రాసనం :**

వజ్రాసనంలో కూర్చోవాలి. రెండు మోకాళ్లను కొంచెం దూరంగా ఉంచాలి. రెండు పాదాల వేళ్లు దగ్గరగా వచ్చి మడమలు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలి. మోచేతులు శరీరానికి పక్కగా తెచ్చి నెమ్మదిగా శరీరాన్ని వెనక్కి తీసుకెళ్లి తలను నేలకు ఆన్చాలి. చేతులు రెండూ నెమ్మదిగా కాళ్లమీద పెట్టాలి. ఈ స్థితిలో ఉండగలిగినంత సమయం ఉండి నెమ్మదిగా చేతి ఆసరాతో యథాస్థితికి రావాలి.

**ఉపయోగాలు :**

- ఊపిరితిత్తులు, పక్కటెములకు మంచి శక్తినిస్తుంది.
- ఆస్తమా ఉన్నవారికి చాలా మంచిది.
- కాలి కండరాలను బలోపేతం చేస్తుంది.
- థైరాయిడ్‌గ్రంథిని ఉత్తేజం చేస్తుంది.

**పరిపూర్ణశుప్త వజ్రాసనం :**

వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా పాదాలు రెండూ రెండు ఎడంగా జరిపి, నడుం భాగాన్ని పాదాల మధ్యన నేలకు ఆనేటట్లుగా ఉంచాలి. ఇప్పుడు నెమ్మదిగా రెండు మోచేతులూ పక్కగా ఆన్చి శరీరాన్ని నెమ్మదిగా వెనుకగా భూమి మీదకు ఆన్చాలి. మొత్తం శరీరం నేలకు ఆనేటట్లుగా ఉంచాలి. రెండు చేతులనూ ఒకదానితో ఒకటి పెనవేసి తల మీదగా నిటారుగా భూమిమీద ఉంచాలి. ఇదే స్థితిలో ఊపిరి మామూలుగా పీలుస్తూ ఉండగలిగినంత సమయం ఉండి మెల్లగా యథాస్థితికి రావాలి.

**ఉపయోగాలు :**

- రిబ్‌కేజ్‌ను ఓపెన్ చేస్తుంది కాబట్టి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండటానికి సహాయ పడుతుంది.
- ఆస్తమా ఉన్నవారికి మంచిది.
- థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఉపయోగకరం.

**జాగ్రత్తలు :**

- మోకాలి నొప్పులు ఉన్నవారు కొద్దిసెకన్లపాటు మాత్రమే చేయవచ్చు.
- నొప్పి బాగా ఉంటే చేయకూడదు.
- కాళ్ల కింద పల్చని దిండు ఉంచవచ్చు.
- సయాటికా ఉన్నవారు చేయకూడదు.
- స్లిప్‌డిస్క్, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు చేయకూడదు.

గమనిక : శుప్తవవ్రూజాసనం చేసిన తరువాత పశ్చిమోత్తానసనం చేయాలి (నెమ్మదిగా). ఈ ఆసనాన్ని వేయలేకపోతే నడుము దగ్గర నుంచి తలవరకు పొడవుగా దిండు పెట్టుకొని ప్రాక్టీస్ చేసుకోవచ్చు.

-యోగాకి ముందు వార్మప్ ఎక్సర్‌సైజెస్ (సూక్ష్మ వ్యాయామాలు) తప్పనిసరిగా చేయాలి.

# చిత్రభాను

# ప్రియాంక కామెడీ సిరీస్!



ప్రస్తుతం హాలీవుడ్ చిత్రసీమపై దృష్టిపెట్టింది ప్రియాంకచోప్రా. అక్కడ మంచి అవకాశాల్ని సొంతం చేసుకుంటూ సత్తా చాటుతున్నది. ఇటీవల విడుదలైన బేవాచ్ సినిమాతో హాలీవుడ్ ప్రేక్షకుల మనసుల్ని గెలుచుకున్న ఈ సుందరి తాజాగా ఓ టీవీ సిరీస్ నిర్మాణానికి సిద్ధమవుతున్నది. బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా చెలామణి అయిన మాధురిదీక్షిత్ జీవిత కథ ఆధారంగా ఈ కామెడీ టీవీ సిరీస్‌ను తెరకెక్కించబోతున్నారు. దీనికి మాధురిదీక్షిత్, ప్రియాంకచోప్రా సంయుక్త నిర్మాతలు. బాలీవుడ్ రచయిత శ్రీరావ్ ఈ టీవీ సిరీస్‌కు స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. మాధురిదీక్షిత్ సినీ ప్రయాణాన్ని హాస్యప్రధానంగా ఈ సిరీస్‌లో ఆవిష్కరించబోతున్నారు. అమెరికాలో పాపులర్ టీవీ షో క్వాంటికో ద్వారా చక్కటి ప్రజాదరణ సొంతం చేసుకున్న ప్రియాంకచోప్రా తాజాగా టీవీ సిరీస్‌కు నిర్మాతగా మారడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వచ్చే ఏడాది ద్వితీయార్థం నుంచి ఈ సిరీస్‌ను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# అకారణంగా తిడుతున్నారు

## బాధతో సంపూ



'బిగ్ బాస్' ఇంటి పరిస్థితులను తట్టుకోలేక తనంతట తానుగా బయటకు వచ్చిన సంపూర్ణేష్ బాబుపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. కొందరైతే ఆయన్ను తీవ్రంగా దూషించడం మొదలు పెట్టారు. ఈ పరిణామాలపై సంపూర్ణేష్ బాబు స్పందించారు. ముందుగా నన్ను ఇంతకాలం ఆదరించిన నా ప్రేక్షక దేవుళ్ళకి, అందరి హీరోల అభిమానులకి చేతులెత్తి నమస్కరిస్తూ.....వారికి క ృతజ్ఞతలు క్షమాపణలు చెప్తున్నాను. మనకి కష్టమొచ్చినప్పుడు, మనం భుజం తట్టిన వాడే నిజమైన హీరో. మానసిక సంఘర్షణకి గురి అయినప్పుడు నన్ను ఇంతటి ప్రేమకి పాత్రుడిని చేసిన రియల్ బిగ్ బాస్ మా "తారక్" అన్న కు సదా రుణ పడి వుంటాను. అంటూ సంపూర్ణేష్ బాబు ఫేస్ బుక్ పేజీలో ఓ పోస్టు పెట్టారు. నా మనసులో భావాలు ఇక్కడ చెప్తున్నాను. ఎక్కువ మంది బిగ్ బాస్‌లో నా నిష్క్రమణ తర్వాత నన్ను అర్థం చేసుకున్నారు. అయితే కొందరు అకారణంగా సోషల్ నెట్వర్కింగ్‌లో దూషించటం బాధ కలిగించింది' అని సంపూ తెలిపారు. 'బిగ్ బాస్ ఇంటి నుండి పిరికితనం వల్లో, మరో కారణం చేతనో రాలేదు. నేను బయటకు రావడానికి కారణం "క్లాస్ట్రోఫోబియా". ఒక రూమ్‌లో బాధించబడినప్పుడు, ఒక రకమైన, అందునా పూర్తిగా నాకు స్ప ృహ లేని స్థితిలో, ఆర్థికంగా, చట్టపరంగా చర్యలు వుంటాయని తెలిసినా బిగ్ బాస్ నుంచి నిష్క్రమించటం జరిగింది' అని సంపూ తెలిపారు. 'ఇది కేవలం పిరికితనంతో చేసిందిగా భావించి, నేను నటించే నా వ ృత్తికి లింక్ పెట్టటం చాలా బాధ కలిగింది. దూషణలు నాకు కొత్త కాదు. నటించడం ఈ జన్మకు దొరికిన అద ృష్టం. నేనెప్పుడూ సమాజానికి సేవ చేస్తూ మీతో కలిసి వుండాలని కోరుకుంటున్నాను' అని సంపూ వ్యాఖ్యానించారు.

# హాట్‌హాట్‌గా పిచ్చెక్కిస్తున్న అమీ జాక్సన్..



వరుస చిత్రాల్లో నటిస్తున్న అమీ జాక్సన్ ప్రస్తుతం గ్రీక్‌లోని మైకోనోస్ దీవుల్లో విహార యాత్ర చేస్తున్నది. బిజీ బిజీ షెడ్యూళ్ల నడుమ కాస్త విరామం దొరకడంతో తన స్నేహితురాలితో కలిసి మైకోనోస్ దీవుల్లో ఎంజాయ్ చేస్తున్నది. బికినీ దుస్తుల్లో హాట్ హాట్‌గా దిగిన తన ఫొటోలను ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం అమీ జాక్సన్ ఫొటోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. అందాల తార అమీ జాక్సన్ ప్రస్తుతం పలు భాషల్లో నటిస్తున్నది. ఇండో-ఆంగ్ల ప్రాజెక్ట్ బూగీ మ్యాన్ చిత్రంలో నటిస్తున్నది. ఈ చిత్ర షూటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. పలు చిత్రాల నటిస్తున్న అమీ జాక్సన్ ఇటీవల మైకోనోస్ దీవుల్లో తన స్నేహితురాలు జారా జోఫనీతో ప్రత్యక్షమైంది.

# మల్టీ స్టారర్ చిత్రంలో వెంకీ, రానా..

టాలీవుడ్‌లో దగ్గుబాటి ఫ్యాన్స్‌కు శుభవార్త. బాబాయి వెంకటేష్, అబ్బాయి రానా దగ్గుబాటి ఒకే చిత్రంలో నటించనున్నారనే వార్త ఫిలింనగర్‌లో ప్రచారం జరుగుతున్నది. తమిళంలో విజయవంతమైన చిత్రానికి రీమేక్‌గా రూపొందుతున్న సినిమాలో వెంకీ, రానాలు కనిపించనున్నారు. మల్టీ స్టారర్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో మరోసారి అగ్రహీరోలు ఒకే చిత్రంలో కనిపించడం శుభపరిణామని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. తమిళంలో విక్రమ్ వేద అనే చిత్రం సంచలన విజయం దిశగా వెళున్నది. ఆర్ మాధవన్, విజయ్ సేతుపతి నటించిన ఈ చిత్రం బ్రహ్మాండమైన వసూళ్లను సాధిస్తున్నది. వీరిద్దరి నటనకు తమిళ ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెలుగు రూపొందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ఈ సినిమాలో వెంకటేశ్, రానా నటించనున్నారనేది తాజా సమాచారం. ఈ చిత్రం కోసం రానా దగ్గుబాటి, వెంకటేశ్‌ను సంప్రదించాం. వారితో సంప్రదింపులు జరుపుతున్నాం. తమిళంలో ఆర్ మాధవన్ పోషించిన పాత్రను వెంకటేశ్, విజయ్ సేతుపతి నటించిన పాత్రకు రానాను అడుగుతున్నాం. విక్రమ్ వేద చూసిన తర్వాత మా మొదటి చాయిస్ వారేనని భావించాం అని ఓ చిత్ర యూనిట్ పేర్కొన్నది.

# ప్రియుడితో హంగామా!



చెన్నై సోయగం శృతిహాసన్ గత కొంత కాలంగా లండన్‌కు చెందిన థియేటర్ ఆర్టిస్ట్ మైఖేల్ కోర్సల్‌తో డేటింగ్ చేస్తున్నదని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ వార్తల్లో నిజం లేదని, అతనెవరో నాకు తెలియదని వివరణ ఇచ్చిన శృతిహాసన్ ఇటీవల ముంబైలో ప్రియుడు మైఖేల్ కోర్సల్‌తో కలిసి హంగామా చేయడం ప్రస్తుతం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. టిగ్మాన్షు దుల్హియా దర్శకత్వంలో రూపొందించిన రాగ్ దేష్ సినిమా ప్రివ్యూని ఇటీవల ముంబైలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రియుడు మైఖేల్‌తో కలిసి హాజరైన శృతిహాసన్ అక్కడికి వచ్చిన వారందరిని ఆశ్చర్యపరిచింది. కార్యక్రమం అనంతరం శృతి, ప్రియుడు మైఖేల్ చేయి చేయి పట్టుకుని బయటికి రావడం విశేషం. ఓ మ్యూజిక్ కాన్సెర్ట్ కోసం కొన్నేళ్ల క్రితం లండన్ వెళ్లిన శృతికి ఓ స్నేహితురాలి ద్వారా మైఖేల్‌తో పరిచయం ఏర్పడిందని, అది ప్రేమగా మారిందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. శృతిహాసన్ మాట్లాడుతూ నా వ్యక్తిగత జీవితం గురించి ప్రతి ఒక్కరికీ చెప్పాల్సిన అవసరం నాకు లేదు. వ్యక్తిగత విషయాల్ని రహస్యంగా ఉంచడానికే ఇష్టపడతాను. ఎవరో ఏదో అన్నారని ప్రతీ విషయానికి స్పందించను అని తెలిపింది. కాటమరాయుడు తరువాత హిందీ చిత్రాలపై దృష్టిపెట్టిన శృతిహాసన్ తాజాగా టిగ్మాన్షు దుల్హియా దర్శకత్వంలో రూపొందనున్న యారా చిత్రానికి ఓకే చెప్పేసింది. 1945 నాటి పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి రానుంది.



# కల్యాణ్‌రామ్ కొత్త చిత్రం షురూ!



కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. జయేంద్ర దర్శకుడు. మహేష్ కోనేరు సమర్పణలో ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్, కూల్ బ్రీజ్ సినిమాస్ పతాకాలపై కిరణ్ ముప్పవరపు, విజయ్‌కుమార్ వట్టికూటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి హీరో ఎన్టీఆర్ క్లాప్ నివ్వగా, శ్యామ్ ప్రసాదరెడ్డి కెమెరా స్విఛాన్ చేశారు. దర్శకుడు క్రిష్ గౌరవ దర్శకత్వం వహించారు. నటుడు హరికృష్ణ స్క్రిప్ట్‌ని అందించారు. ఈ సందర్భంగా కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ మహేష్ కోనేరు మా కుటుంబ సభ్యుడితో సమానం. తనతో గత రెండేళ్లుగా కలిసి ప్రయాణిస్తున్నాను. ఈ సినిమా నేను చేయడానికి కారకుల్లో అతను ఒకరు. గత 13ఏళ్లుగా విభిన్నమైన చిత్రాలు చేస్తూనేవున్నాను. ఎంత డిఫరెంట్ సినిమా చేసినా అందులో కమర్షియల్ అంశాలు వుంటూనే వున్నాయి. జయేంద్ర చెప్పిన కథ వాటన్నింటికి భిన్నంగా అనిపించింది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ చేయాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్నాను. అది ఈ సినిమాతో కుదిరింది. పి.సి.శ్రీరామ్‌తో కలిసి పనిచేయడం గౌరవంగా వుంది. ఇందులో కొత్త కల్యాణ్‌రామ్ ని చూస్తారు అన్నారు. మహేష్ కోనేరు మాట్లాడుతూ పాత్రికేయులలో ఒకడిగా మెలిగిన నేను ఈ సినిమాతో నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతున్నాను. నిర్మాతగా మరిన్ని మంచి చిత్రాల్ని అందించాలనే ఆలోచన వుంది. తొలి షెడ్యూల్ ఆర్కాడ్‌లో మొదలవుతుంది. ఆగస్టు 5 నుంచి 7 వరకు అక్కడే షూటింగ్ చేస్తాం. తరువాత ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ చివరి వారం వరకు హైదరాబాద్‌లో చిత్రీకరిస్తాం.

## జీవనశైలి మార్పుతోనే
# క్యాన్సర్ విస్తరణ



అనంతపురం: జీవనశైలి, పారిశ్రామికీకరణ వంటి సమస్యలతో క్యాన్సర్ చాపకింద నీరులా విస్తరిస్తోందని హైదరాబాద్ అమెరికన్ అంకాలజీ సంస్థ (ఏవోఐ) వైద్య సంచాలకుడు, ప్రముఖ రేడియేషన్ అంకాలజిస్టు బాబయ్య పేర్కొన్నారు. అనంత నగరం మాసినేని గ్రాండ్ సభా మందిరంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సంస్థకు చెందిన రేడియేషన్ అంకాలజిస్టు మిర్జా అతార్ అలీ, మెడికల్ అంకాలజిస్టు అరుణ్, సర్జికల్ అంకాలజిస్టు ప్రతాప్‌వర్మ, క్లినికల్ హిమటాలజీ-బీఎంటీ ఎస్‌కే గుప్తా తదితరులతో కలిసి డాక్టర్ బాబయ్య పలు విషయాలను తెలియజేశారు. ఇన్నేళ్లూ క్యాన్సర్ కేవలం పాశ్చాత్య దేశాల్లోనే విస్తరించేది. ఇపుడు మన దేశంలోనూ విజృంభిస్తోంది. జీవనశైలి, ఇతర కారణాలతో గర్భస్థ, రొమ్ము, గొంతు, కడుపు.. వంటి రకాల క్యాన్సర్లు జనాన్ని వేధిస్తున్నాయి. ముఖ్యంగా అనంత జిల్లాలో గర్భాశయ ముఖ ద్వారం, రొమ్ము, కడుపు క్యాన్సర్లే ఎక్కువ ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడిస్తోందన్నారు. రొమ్ము క్యాన్సర్ మధ్య తరగతి యువతిలో ఎక్కువగా బయట పడుతోంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పేద మహిళల్లోనే అధికంగా ఉందన్నారు. వ్యక్తిగత శుభ్రత లేమితోనే ఇది సోకుతున్నట్లు చెప్పారు. వీటిపై కనీస అవగాహన ఉండాలనీ.. విస్తృత ప్రచారం ద్వారా ప్రాథమికంగా అనేక రకాల క్యాన్సర్లను నివారించే వీలుందన్నారు. త్వరలోనే తమ సంస్థ తరపున ప్రాథమిక స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఉన్నామన్నారు. ఇదే క్రమంలోనే అనంత లేదా కడపలో క్యాన్సర్ సంస్థను ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరలోనే ఎక్కడ అనేది ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వె%ద్య సేవ వంటి పథకాలను కూడా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# దిక్కుతోచని స్థితిలో కోహ్లి, శాస్త్రి



హైదరాబాద్: శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టు మ్యాచ్‌ల సిరిస్‌లో 1-0తో ముందంజలో ఉంది. లంకపై తొలి టెస్టు గెలిచిన ఆనందం కెప్టెన్ కోహ్లితో పాటు కోచ్ రవిశాస్త్రికి ఎక్కువ సేపు నిలవలేదు. వీరిద్దరికీ ఇప్పుడు కొత్త తలనొప్పి వచ్చి పడింది. రెగ్యులర్ ఓపెనర్ కేఎల్ రాహుల్ జ్వరం కారణంగా గాలే టెస్టుకు దూరమైన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో అభినవ్ ముకుంద్.... ధావన్‌తో కలిసి బరిలోకి దిగాడు. ధావన్ తన మార్క్ షాట్లతో అలరిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అభినవ్ ముకుంద్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనప్పటికీ... రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ నుంచి సహకారం లభించకున్నా ముకుంద్ 81 పరుగులు చేశాడు. ఇక పుజారా, కోహ్లి సెంచరీలతో చెలరేగారు. రహానే కూడా నిలకడ ఆడుతుండటంతో టాప్-4 బ్యాట్స్‌మెన్ ఫామ్‌లోకి రావడం జట్టుకి వరంగా మారింది.

దీంతో ఆగస్టు 3 నుంచి కొలంబో వేదికగా జరగనున్న రెండో టెస్టు మ్యాచ్‌కి ఓపెనర్లుగా ఎవరిని ఎంచుకోవాలో తెలీని పరిస్థితిలో ఉన్నారు కెప్టెన్ కోహ్లి, కోచ్ రవిశాస్త్రి. జ్వరం నుంచి కోలుకొని ఓపెనర్ లోకేశ్ రాహుల్ రెండో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చాడు. దీంతో ముకుంద్, ధావన్‌లలో ఎవరో ఒకరికే అవకాశం దక్కనుంది. తొలి టెస్టు విజయం తర్వాత మీడియా సమావేశంలోనూ కోహ్లి ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'ఇదో క్లిష్టమైన సమస్య. ఇప్పుడు నలుగురు ఓపెనర్లు మంచి జోరుమీదున్నారు. ధావన్ మెల్‌బోర్న్ పోదామనుకున్నాడు.

కానీ 190 బాదాడు. జీవితంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఇదో తలనొప్పి వ్యవహారమే అయినా మంచి నిర్ణయమే తీసుకుంటాం. మిగతా వాళ్లు పరిస్థితిని అర్థం చేసుకుంటారు. ముగ్గురు నలుగురు ఓపెనర్లు ఉన్నా ఇద్దరికే కదా అవకాశం' అని కోహ్లి చెప్పాడు.

## నైపుణ్యాన్ని పెంపొందించి
# ఉద్యోగాల కల్పనే లక్ష్యం



కృష్ణలంక: యువతలో అంతర్లీనంగా దాగున్న ప్రతిభా, పాటవాలను వెలికితీసి మరింత నైపుణ్యాన్ని పెంపొందించడమే నైపుణ్యాభివృద్ధి సంస్థ లక్ష్యమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు. కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మూడేళ్లలో సుమారు లక్షమంది నిరుద్యోగులకు కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం ద్వారా 36 వేల మందికి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు లభించాయన్నారు. ఏడాదిన్నర కాలంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 12 జాబ్ మేళాల ద్వారా సుమారు 1642 మంది ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. కృష్ణలంకలో నిర్వహించిన బాజ్‌మేళాలో సుమారు 1290 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, 1000 మంది హాజరయ్యారు. హెచ్‌డీఎఫ్‌సీ, టెక్ మహీంద్ర, రాయల్ ఎన్‌ఫీల్డ్ , ఫ్లిప్‌కార్ట్, జస్ట్ డయల్ తదితర 15 కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## ఒలింపిక్స్‌లో క్రికెట్.. ఇండియా చేతుల్లోనే..!




ముంబై: ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉన్న స్పోర్ట్స్‌లో క్రికెట్ కూడా ఒకటి. అయినా ఇప్పటికీ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు మాత్రం స్థానం దక్కలేదు. చివరిసారి 1900లో పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు దక్కింది. మళ్లీ ఇన్నాళ్లకు 2024 ఒలింపిక్స్‌లో టీ20 క్రికెట్‌కు స్థానం కల్పించాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భావిస్తున్నది. ఇదే విషయాన్ని ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) ద ృష్టికి తీసుకెళ్లింది. అయితే ఐవోసీ మాత్రం క్రికెట్ ఆడే ప్రముఖ దేశాలు ఒకే చెబితేనే బిడ్డింగ్ వేయాలని స్పష్టంచేసింది.

# సేవింగ్స్ ఖాతాలపై వడ్డీరేటు తగ్గుదల

న్యూఢిల్లీ: ఎస్‌బిఐ తన ఖాతాదారులకు మరోసారి షాకిచ్చింది. పొదుపు ఖాతాలపై చెల్లించే వడ్డీని తగ్గించింది. వడ్డీరేటును 0.5 శాతం నుండి (50 బేసిస్ పాయింట్లు) కోత పెట్టింది. ఈ రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని ఎస్‌బిఐ ప్రకటించింది.

ఇటీవలనే వివిద మెచ్యూరిటీ టర్మ్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటును 50 పాయింట్ల మేరకు తగ్గించింది ఎస్‌బిఐ. సేవింగ్స్ ఖాతాలపై వార్షిక వడ్డీ రేటను 0.5 శాతం తగ్గిస్తున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది.

రూ. కోటివరకు ఉన్న సేవింగ్స్ డిపాజిట్లపై గతంలో 4శాతం వడ్డీ ఇస్తుండగా ఇప్పుడు దాన్ని 3.5 శాతానికి తగ్గించినట్టు బ్యాంకు ప్రకటించింది. రూ. కోటికిపైగా ఉంటే మాత్రం 4 శాతం వడ్డీని మాత్రమే వడ్డీని ఇవ్వనుంది.

ద్రవ్యోల్బణ రేటు తగ్గడం వల్లే వడ్డీ రేట్లను తగ్గించినట్టు ఎస్‌బిఐ ప్రకటించింది. మరో వైపు వడ్డీరేట్లను తగ్గించినట్టు ప్రకటించడంతో బుల్ మార్కెట్‌లో ఎస్‌బిఐ షేర్ 4 శాతం లాభాలతో ట్రేడ్ అవుతోంది.

ఒకవైపు ప్రైవేట్ బ్యాంకులన్నీ 6 శాతం వడ్డీని అందిస్తున్నాయి. ఎస్‌బిఐ మాత్రం ఇప్పటికీ 4 శాతం వడ్డీని మాత్రమే ఇస్తోంది. దీనిపై కూడ కోత పెట్టడం గమనార్హం.



# పేదల వైద్యుడు డాక్టర్ కె.కె.వి.ఎ.
## జన్మదినానికి బారీగా తరలివచ్చిన ఆత్మీయులు



అనకాపల్లి: డాక్టర్ కెకెవిఎ నారాయణరావు ... ఉరఫ్ పేదల వైద్యుడు, నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం తపించే వక్తి, పట్టణంలోని కళ్యాణి నర్సింగ్‌హోం ఏర్పాటు చేసి ఎందిరికో ప్రాణదానం చేసిన వ్యక్తిగా అందరికీ సుపరిచితులు ఆదివారం ఆయన జన్మదినం జరిగిన తీరు చూస్తే జనధారణ, ఆత్మీయులు ఆదరణ, అర్ధం అవుతుంది. సుమారు 3వేల మంది నియోజకవర్గం నలుమూలల నుండి పూడిమడక రోడ్‌లోని నర్సింగ్‌హోమ్ కి వచ్చి శు భాకాంక్షలు తెలియజేసారంటే ఆయనకి ఉన్న అభిమానుల ఆదారణ, తెలియజేస్తుంది. పౌర్ణమి సేవా సంస్థ స్థాపించి ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న డాక్టరు జన్మదినం సందర్భంగా 5వందల మందికి ఉచితంగా థైరాయిడ్, లివర్ (కాలేయం) వైద్య పరిక్షలు, రక్త పరిక్షలు నిర్వహించడం, ఆయన దాత్రత్వానికి అద్దం పట్టింది. థైరాయిడ్ పరిక్ష నిర్వహిస్తే 500, లివర్ (కాలేయం) పరిక్ష నిర్వహిస్తే 600 రూపాయలు ఖర్చు చేయాల్సిందే. అది పేదలకు భారమే. అలాంటి పరిక్షలను ఉచితంగా నిర్వహించి, పేదల వైద్యుడయ్యారు అనటంలో సందేహం లేదు. అలాగే జన్మదినాన్ని ఆర్బాటంగా చేయలేదు. ఆయన తండ్రి 6 నెలల క్రితం మృతిచెందడమే కారణం. అయినా పెద్ద యెత్తున అభిమానులు మిత్రులు, ఆత్మీయులు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలతో ముంచెత్తారు. అంతేకాదు ఆయనతో ఆత్మీయతను పంచుకున్నారు. అలాగే ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణరావు, డాక్టర్ నారాయణరావు దంపతులని సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి అభిమానులు శుభాకాంక్షలు తెలియచేయడానికి వస్తున్నవారితో సందడిగా నర్సింగ్‌హోమ్ కనిపించింది. ఏ కార్యక్రమం చేసిన ఆ కార్యక్రమానికి వన్నె తెచ్చే డాక్టర్ కెకెవిఎ అందరివాడు అని, జన్మదిన వేడుక నిరూపించింది. పదవులు ఇచ్చేది కొందరికే అయితే ఆ పదవులకు వన్నె తెచ్చే వ్యక్తి డాక్టర్ అనక తప్పదు. నిరంతరం పేదల పక్షపాతిగా తపించే నారాయణరావు భవిష్యత్‌లో మరెన్నీ పుట్టినరోజులు జరుపుకోవాలని, ఎన్నెన్నో పదవులు అలంకరించాలని, అభిమానుల ఆకాంక్ష.



# నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

విజయవాడ: అధికారుల పనితీరును మెరుగుపరచుకోవాలని, నిర్దేశించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను హెచ్చరించారు. నగరంలోని విడిది కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అమలు చేస్తున్న ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. జూలై 31 నాటికి స్వయం సహాయక సంఘాలకు రూ.320 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలనేది లక్ష్యంగా ఇంతవరకూ రూ.130 కోట్లు మాత్రమే అందించారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

జిల్లాలోని పది క్లస్టర్లలో పది మంది ఏపీఎంలు ఉన్నారని, ఎందుకు లక్ష్యాన్ని సాధించలేదని ఆయన ప్రశ్నించారు. వనం-మనం కార్యక్రమంలో డీఆర్డీఏ ద్వారా అన్ని మండలాల్లోను పెద్ద సంఖ్యంలో మొక్కలు నాటాలన్నారు. స్త్రీ నిధి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

డీఆర్‌డీఏ పీడీ డి.చంద్రశేఖరరాజు, ఏపీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# సమైక్యతకు చిహ్నాలు.. క్రీడలు
## రాష్ట్ర అంతర విశ్వవిద్యాలయాల బోధనేతన సిబ్బంది క్రికెట్, వాలీబాల్ టోర్నీ ప్రారంభం



తిరుపతి: ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, ఉద్యోగుల మధ్య సమైక్యతకు క్రీడలు దోహద పడతాయని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టారు ఆచార్య మచ్చా భాస్కర్ పేర్కొన్నారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్టేడియంలో వైస్ ఛాన్సలర్స్ కప్ రాష్ట్ర అంతర విశ్వవిద్యాలయాల బోధనేతన సిబ్బంది క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తొలుత రెక్టారు ఎస్వీయూ క్రీడా పతాకాన్ని, జాతీయ పతాకాన్ని రిజిస్ట్రారు ఎం.దేవరాజులు ఆవిష్కరించారు. అనంతరం దేవరాజులు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి క్రీడల్లో ప్రవేశం పొందడం ద్వారా వ్యక్తిగతంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఎస్వీయూ క్రీడామండలి కార్యదర్శి ఆచార్య డి.కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎస్వీయూ వేదికగా బోధనేతర సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడోత్సవాల్లో పాల్గొనేందుకు ఎనిమిది విశ్వవిద్యాలయాలు ఎంట్రీలు పంపగా ఏడు విశ్వవిద్యాలయాలు పోటీకి హాజరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ క్రీడామండలి సహాయ కార్యదర్శి డాక్టరు అవల్దారు గిరిధర్‌రాజు, అకడమిక్ కన్సల్‌టెంట్ డాక్టరు ఎ.నాగమణి, ఎస్.గఫూర్, ఇ.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ☆ e-mail: vijayabhanudaily@gmail.com